ప్రజాశక్తి

ఆదివారం 17 మార్చి 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

ఎన్నికల నగారా

❁కృష్ణాజిల్లాలో మొత్తం ఓట్లు15,18,255
❁మహిళల 43,402 అధికం

❁ఎన్‌టిఆర్ జిల్లాలో మొత్తం ఓట్లు 6.75 లక్షలు
❁పురుషులు 8.17 లక్షలు ❁మహిళలు 8.57 లక్షలు



❁అమల్లోకి కోడ్ ❁అధికార యంత్రాంగం అప్రమత్తం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల సమరానికి నగరామోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఏపీలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను శనివారం విడుదల చేసింది. తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్రంలో నాలుగో దశలో ఎన్నికలు నిర్వహించనుంది. ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనుంది. 25వ తేదీ వరకు నామినేషన్‌లు స్వీకరిస్తారు. షెడ్యూల్ విడుదలైన 65 రోజుల తర్వాత మే నెల 13న పోలింగ్ జరగనుంది. ఎన్నికల నగారా మోగడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కోడ్ అమల్లోకి రావడంతో ప్రజాప్రతినిధుల అధికారిక పర్యటనలకు బ్రేక్ పడింది. జిల్లాలోని మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు (మిగతా 6లో)

ఎన్‌టిఆర్ జిల్లాలో నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు

నియోజకవర్గం పేరు	పురుష ఓటర్లు	మహిళా ఓటర్లు	మొత్తం
తిరువూరు	1,01,327	1,04,142	2,05,476
విజయవాడ పశ్చిమ	1,23,218	1,25,596	2,48,849
విజయవాడ సెంట్రల్	1,33,048	1,40,656	2,73,754
విజయవాడ తూర్పు	1,29,721	1,35,036	2,64,778
మైలవరం	1,34,410	1,41,981	2,76,409
నందిగామ	0,98,531	1,04,784	2,03,322
జగ్గయ్యపేట	0,97,229	1,05,166	2,02,407
మొత్తం	8,17,484	8,57,361	16,74,995

కృష్ణాజిల్లాలో ఓటర్ల వివరాలు

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం	పోలింగ్ కేంద్రాలు
గన్నవరం	1,33,839	1,43,469	15	2,77,323	306
గుడివాడ	0,96,342	1,04,434	10	2,00,786	230
పెడన	0,82,245	0,83,524	01	1,65,770	216
మచిలీపట్నం	0,93,492	1,00,070	12	1,93,574	202
అవనిగడ్డ	1,04,121	1,06,823	21	2,10,965	267
పామర్రు	0,88, 815	0,94,340	03	1,83,158	238
పెనమలూరు	1,38,540	1,48,136	03	2,86,679	304
మొత్తం	7,37,394	7,80,796	65	15,18,255	1,763

ఎన్నికల నిర్వహణకు సిద్ధం : కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా): ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. శనివారం ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి కలెక్టరేట్లోని మీడియా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లాలో 1,010 పోలింగ్ ప్రాంతాల్లో 1,763 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎన్నికల ప్రక్రియపై (మిగతా 6లో)

రేషన్ వాహనం స్టిక్కర్లు తొలగించిన దృశ్యం

ఎస్.ఉదయభాను

ఎం.జగన్మోహనరావు

వెలంపల్లి శ్రీనివాసరావు

షేక్ ఆసిఫ్

నల్లగట్ల స్వామిదాసు

దేవినేని అవినాష్

ఎస్.తిరుపతిరావు

జోగి రమేష్

కైలే అనిల్‌కుమార్

కొడాలి నాని

సింహాద్రి రమేష్‌బాబు

వల్లభనేని వంశీ

పేర్ని కిట్టు

ఉప్పాల రాము

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో వైసిపి అభ్యర్థులు వీరే

ప్రజాశక్తి - కృష్ణా, విజయవాడ ప్రతినిధులు

కృష్ణాజిల్లాలోని మచిలీపట్నం పార్లమెంట్‌తోపాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు వైసిపి అధిష్టానం శనివారం అభ్యర్థులను ఖరారు చేసింది. మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖర్‌ను ప్రకటించింది. అవనిగడ్డకు సిట్టింగ్ ఎంఎల్‌ఎ సింహాద్రి రమేష్‌బాబు, పామర్రుకు సిట్టింగ్ ఎంఎల్‌ఎ కైలే అనిల్‌కుమార్, గుడివాడకు సిట్టింగ్ ఎంఎల్‌ఎ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని), గన్నవరంనకు మాజీ ఎంఎల్‌ఎ వల్లభనేని వంశీ తమ స్థానాల్లోనే తిరిగి పోటీ చేయనున్నారు. గత ఎన్నికల్లో గన్నవరం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన వంశీ ఈ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు. మంత్రి జోగి రమేష్‌ను పెడన నుంచి పెనమలూరు అసెంబ్లీ అభ్యర్థిగా మార్పు చేశారు. మచిలీపట్నం అభ్యర్థిగా పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), పెడన అభ్యర్థిగా ఉప్పాల రాము పోటీ చేయనున్నారు. వీరిద్దరూ తొలగిసారిగా బరిలోకి దిగుతున్నారు. అలాగే ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు వైసిపి అధిష్టానం తమ అభ్యర్థులను ప్రకటించింది. విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా కేశినేని శ్రీనివాస్ (నాని)కి టికెట్ కేటాయించింది. నందిగామ అసెంబ్లీకి సిట్టింగ్ ఎంఎల్‌ఎ డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావును, తిరువూరుకు నల్లగట్ల స్వామిదాస్, విజయవాడ తూర్పుకు దేవినేని అవినాష్, విజయవాడ పశ్చిమకు షేక్ ఆసిఫ్, విజయవాడ సెంట్రల్‌కు సిట్టింగ్ ఎంఎల్‌ఎ వెలంపల్లి శ్రీనివాసరావు, జగ్గయ్యపేటకు సిట్టింగ్ ఎంఎల్‌ఎ సామినేని ఉదయభాను, మైలవరంనకు సర్నాల తిరుపతిరావును ఖరారు చేసింది.

ఎన్‌టిఆర్ జిల్లాలోని అసెంబ్లీ అభ్యర్థులు

జగ్గయ్యపేట	సామినేని ఉదయభాను
నందిగామ	మొండితోక జగన్మోహనరావు
విజయవాడ సెంట్రల్	వెలంపల్లి శ్రీనివాసరావు
విజయవాడ పశ్చిమ	షేక్ ఆసీఫ్
విజయవాడ తూర్పు	దేవినేని అవినాష్
మైలవరం	సర్నాల తిరుపతిరావు
తిరువూరు	నల్లగట్ల స్వామిదాసు

కృష్ణాజిల్లాలోని అసెంబ్లీ అభ్యర్థులు

పెనమలూరు	జోగి రమేష్
గుడివాడ	కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని)
పామర్రు	కైలే అనీల్ కుమార్
అవనిగడ్డ	సింహాద్రి రమేష్‌బాబు
గన్నవరం	వల్లభనేని వంశీమోహన్
మచిలీపట్నం	పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)
పెడన	ఉప్పాల రాము

విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని)

మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

దేశ, రాష్ట్ర భవిష్యత్తుకు ఈ ఎన్నికలే కీలకం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - విజయవాడ : దేశ, రాష్ట్ర భవిష్యత్తుకు ఈ ఎన్నికలే కీలకమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ సిపిఎం ఆత్మీయ సమావేశం ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షతన గవర్నరుపేటలోని ఎంబి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో శనివారం రాత్రి జరిగింది. ఈ సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశాన్ని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడంతోపాటు రాజ్యాంగాన్ని హరించి వేస్తున్న కేంద్రంలోని బిజెపి-మోడీని, దానికి ప్రత్యక్షంగా మద్దతునిస్తున్న టిడిపి, జనసేన (మిగతా 6లో)

జనసేన శ్రేణుల ధర్నా

- పశ్చిమలో చతుర్ముఖ పోటీ : పోతిన ప్రకటన
- పవన్ కళ్యాణ్ ఫొటోతోనే ప్రచారం

వార్త 6లో

రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : ఆదివారం సాయంత్రం 6.32
సహర్ : సోమవారం ఉదయం 5.00

పర్యావరణ పరిరక్షణపై ర్యాలీ

ప్రజాశక్తి - మైలవరం : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎల్‌బిఆర్ సిఇ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.హరినాథ్ రెడ్డి అన్నారు. లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల దత్తత గ్రామమైన కనిమేర్లతండాలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జరిగే స్పెషల్ క్యాంపులో భాగంగా శనివారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ పెనుభూతమై మానవ మనుగడను ప్రశ్నార్థకం చేస్తుందని ప్లాస్టిక్ భూతం పర్యావరణాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. ప్లాస్టిక్ రహిత గ్రామంగా అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని ఆపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శివహరి ప్రసాద్, ఉమామహేశ్వర రెడ్డి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

వైసిపికి మహిళలే స్టార్ క్యాంపెయినర్లు : ఎంఎల్‌సి

ప్రజాశక్తి - నందిగామ : వైసిపికి మహిళలే స్టార్ క్యాంపెయినర్లు అని ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలో వైసిపి కార్యాలయంలో పార్టీ మహిళా ప్రజాప్రతినిధులు, మహిళా నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇళ్లు లేని పేద కుటుంబాల్లో 30 లక్షల మంది మహిళలకు వారి పేరుతోనే ఇళ్ల పట్టాలిచ్చిన ఘనత సీఎం జగన్ సొంతమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ ఎంపీపీలు కోటేరు లక్ష్మీ, జడ్పిటిసిలు కీర్తి సౌజన్య,నందిగామ మున్సిపల్ చైర్మన్ ఓర్సు లక్ష్మీ, షహనాజ్ బేగం, సర్పంచులు నాయుడు ఉదయ లక్ష్మీ, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న సామినేని ఉదయభాను

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : మండల పరిధిలోని నవాబుపేట నుండి నందిగామ మండలంలోని బెల్లంకొండ వారి పాలెం వరకు రూ.2 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో జగ్గయ్యపేట నియోజకవర్గంలో అన్ని ప్రధాన రహదారులను పూర్తి చేసినట్లు తెలిపారు. నవాబుపేట గ్రామంలో 30 ఏళ్ల చరిత్ర కలిగిన నవాబుపేట నుండి బెల్లంకొండ వారి పాలెం వరకు రోడ్డును కూడా శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. 6 కోట్లతో నవాబుపేట నుండి జయంతిపురం వరకు రోడ్డును కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు సన్మానం

ప్రజాశక్తి - నందిగామ : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా నందిగామ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. నందిగామ, చందర్లపాడు మండల శాఖల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నందిగామ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పి.విజయలక్ష్మి అధ్యక్షతన మహిళలకు సన్మానం చేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రమణయ్య, నందిగామ మండల శాఖ అధ్యక్షులు ఎం.వి.ఎస్.ఎన్ బెనర్జీ, రాష్ట్ర కౌన్సిలర్ గంగరాజు, సిఐటియు నాయకురాలు కె.సరళ, యుటిఎఫ్ నందిగామ మండల శాఖ అధ్యక్షులు బెనర్జీ మాట్లాడుతూ సమాజ పురోగతి మహిళలపై ఆధారపడి ఉందన్నారు. మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని కోరారు. పి.ప్రశాంతి హిందీ పండిట్ , శ్రీలక్ష్మి అంగన్వాడీ టీచర్, సిహెచ్.అలేఖ్య టీచర్ , వి.పిచ్చమ్మ అంగన్వాడీ టీచర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎం.వెంకటేశ్వర రావు, సిహెచ్.నరసింహారావు, వెంకటాద్రి. కె.లక్ష్మీనా రాయణ, బి.రామారావు, జి.లక్ష్మీనారాయణ, డి.శ్రీనివాసరావు, కె శ్రీనివాస నాయక్, మీరా పాల్గొన్నారు.

మహిళలను సన్మానిస్తున్న యుటిఎఫ్ నాయకులు

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు అంతరాష్ట్ర చెక్ పోస్టులో ఇతర రాష్ట్రాల నుండి ఆంధ్రప్రదేశ్‌కి తరిలి వచ్చే ప్రతి వాహనాన్ని యస్ఇబి పోలీస్, వాణిజ్య పన్నుల శాఖ, రోడ్డు రవాణా శాఖ సిబ్బంది తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఇప్పటికే ఇతర రాష్ట్రాల నుండి ఆంధ్రప్రదేశ్‌లోకి తరలిస్తున్న అక్రమ మద్యం, మాదకద్రవ్యాలను తరలిస్తున్న వ్యక్తులను, వారి వాహనాలను పట్టుకొని వారిపై కేసులను నమోదు చేసి, వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్.ఇ.బి సిఐ కె.శ్రీధర్ తెలిపారు. సరైన బిల్లులను, వాటికి సంబంధించిన సరైన పత్రాలను చూపించని నగదు, బంగారం, సిల్వర్ ఆర్నమెంట్ వస్తువులను సైతం పట్టుకున్నట్లు వాణిజ్య పన్నుల శాఖ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.ఇ.బి ఎస్ఐలు ఇ.రవికుమార్, పి.రాంబాబు, బి.ఫణికుమార్, వాణిజ్య పన్నుల శాఖ నుంచి వివిఎన్ సత్యనారాయణ, చిల్లకల్లు ఎఎస్ఐ బి.హనుమయ్య, సిబ్బంది, ఆర్.టి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని తొర్రగుంటపాలెంలో యువ నాయకులు, స్థానిక వార్డు కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో 165 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పాల్గొని పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రసాద్ బాబు అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో ఉదయభాను మాట్లాడుతూ తొర్రగుంటపాలెంలో ఇళ్ల స్థలాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతుండగా వార్డు కౌన్సిలర్ తమ తనయుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ ఇళ్ల స్థలాలు తీసుకురావాలని ఎంతో కృషి చేశాడని అన్నారు. **పెనుగంచిప్రోలు :** మండలంలోని ముచ్చింతాల గ్రామంలో శనివారం 78 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.10 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 31 లక్షల ఇళ్లను నిర్మిస్తున్నారని అన్నారు. నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూప రేఖలు మారుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : శ్రీ స్వామివారి కళ్యాణానికి వచ్చి, పోవు భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు ఘనంగా ఉండాలని గంపలగూడెం తహశీల్దార్ డి.సుగుణ ఆదేశించారు. ఈనెల 23వ తేదీ నుండి 28 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ విషయమై శనివారం అన్ని శాఖల అధికారులతో ఆలయ ప్రాంగణంలో శనివారం సమీక్ష నిర్వహించారు. 25వ తేదీ రాత్రి శ్రీ స్వామివారి కల్యాణానికి ఏర్పాట్లు ఘనంగా ఉండాలన్నారు. విద్యుత్తు, పారిశుధ్యం, మంచినీరు, ప్రయాణం, తదితర శాఖల అధికారులతో, సమీక్ష నిర్వహించారు. భక్తులకు మోటార్ల ద్వారా జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేయనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఎప్పటివలె కొనసాగునున్న వివిధ స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాలల్లో సైతం చురుకుగా, ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కావూరి శశిరేఖ, ఎంపిడిఒ టివిఎస్ నాగేశ్వరరావు, ఎస్ఐ ఎస్.శ్రీను, విద్యుత్ ఎఇ కె.వాసు, ఎఒ బి.సాయి, శ్రీ పంచాయతీరాజ్ పూర్ణచంద్రరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్లెక్సీలను తొలగించాలి

ప్రజాశక్తి - వత్సవాయి : ఆంధ్రప్రదేశ్ సాధారణ అసెంబ్లీ ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వత్సవాయి మండలంలో 25 గ్రామపంచాయతీలో ఉన్న ఫ్లెక్సీలను, బ్యానర్, తొలగించాలని వత్సవాయి ఎండిఓ భరత్ రాజు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ వత్సవాయి మండలంలో 25 గ్రామపంచాయతీలో అన్ని రాజకీయ పార్టీల నేతలు పోస్టర్లు, బ్యానర్లు, జెండాలు పొలిటికల్ హోర్డింగులు, గోడ రాతలు, బోర్డులు, కటౌట్లు, ఫ్లెక్సీలు ఇతర ఫోటోలను ఎనిమిది గంటల్లో తొలగించాలని, లేనిపక్షంలో ఎంసిసి రూల్స్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. **తిరువూరు** :ఎన్నికల షెడ్యూల్ వెలువడిన 24 గంటల్లోగా ప్రభుత్వ ఆస్తులపై గల అన్ని రకాల వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, జెండాలు వంటివన్నీ తొలగించాలని తిరువూరు రెవెన్యూ డివిజన్ అధికారి కె.మాధవి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు.

పొలిటికల్ ప్లెక్సీలు తొలగింపు

ప్రజాశక్తి - నందిగామ : ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే నందిగామ మున్సిపల్ కమిషనర్ హేమమాలిని దగ్గరుండి నందిగామ గాంధీ సెంటర్‌లో వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన బ్యానర్లను తొలగించేలా చర్యలు తీసుకున్నారు. మున్సిపల్ కమిషన్ దగ్గరుండి మున్సిపల్ సిబ్బంది ద్వారా వివిధ రాజకీయ పార్టీల కు సంబంధించిన బ్యానర్లను తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ హేమమాలిని మాట్లాడుతూ ఈ రోజు నాలుగు గంటల నుండి నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే రాజకీయ పార్టీలకు చెందిన బ్యానర్లు ఫోటోలు తొలగించామని నందిగామ అర్బన్‌కు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారిగా సురేష్ నియమించారని తెలిపారు. నందిగామ అర్బన్‌కు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు చేయాలనుకున్న పురపాలక సంఘ అధికారులకు ఇన్ఫార్మ్ చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నామ్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు.

లోక్ అదాలత్‌లో పలు కేసులు పరిష్కారం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో 111 కేసుల్లో కక్షిదారులు రాజీపడినట్లు బార్ అససియేషన్ అధ్యక్షులు సంకురాత్రి జనార్ధనరావు, ప్రధానకార్యదర్శి అంకిరెడ్డి అంజనరెడ్డి తెలిపారు. ప్రిన్స్ పల్ జూనియర్ సివిల్ జడ్జి మోతీలాల్ అద్యక్షతన అదాలత్‌లో సివిల్ 18, క్రిమినల్ 77, చెక్ బౌన్స్ 12, మనోవర్తి 3, గృహహింస చట్టం ఒకటితో కలిపి మొత్తం 111 కేసులు పరిష్కారమైనట్లు చెప్పారు. క్షణికావేశంలో వివిధ నేరాలకు అక్రమాలకు పాల్పడి కేసుల్లో చిక్కుకొని కోర్టు చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా ఇబ్బంది పడే వారికి జాతీయ లోక్ అదాలత్ రాజీమార్గం చూపించిందని న్యాయమూర్తి అన్నారు. **నందిగామ :** లోక్ అదాలత్ ద్వారా తక్షణమే సమస్యలు పరిష్కారం దిశగా న్యాయం జరుగుతుందని జిల్లా జడ్జి వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం నందిగామ జిల్లా కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ జాతీయ లోక్ అదాలత్ లో175 సివిల్ క్రిమినల్ కేసులు పరిష్కరించి లబ్ధి దారులకు రూ.3,11,10,350/- చెక్కులు జిల్లా జడ్జి శ్రీనివాసరావు చేతులు మీదుగా పంపిణీ చేశారు. జిల్లా జడ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగము చేసుకోవాలని కోరారు. నందిగామ సబ్ కోర్టు జడ్జి వి.లక్ష్మీ రాజ్యం, జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్ పాల్గొన్నారు.

పౌష్టికాహార పక్షోత్సవాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని బలుసుపాడు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా శనివారం పౌష్టికాహార ఆవశ్యకత గురించి వివరించి, ర్యాలీ నిర్వహించారు. కిషోరి బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సువర్ణ, హెల్త్ డిపార్ట్‌మెంట్ శ్రీలేఖ, గ్రామ మహిళా సంరక్షణ కార్యకర్త జయశ్రీ, అంగన్వాడీ కార్యకర్తలు ఎం.ఉషారాణి, కె.శకుంతల, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, కిషోరి బాలికలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు :** మండల పరిధిలోని అనిగండ్లపాడు, పెనుగంచిప్రోలు, ముండ్లపాడు గ్రామంలోని అంగన్వాడీ కార్యకర్తలు ఆధ్వర్యంలో చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు, సూపర్‌వైజర్ ఉషారాణి పర్యవేక్షణలో శనివారం పోషణ్ పక్వాడ పక్షత్సవాల్లో భాగంగా గర్భిణులకు రక్త పరీక్షలు, ఐదు సంవత్సరాల పిల్లలకు ఐరన్ సిరప్ వేయడం, కిషోర బాల బాలికలకు చిరుధాన్యాలు వాటి పోషక విలువలపై అవగాహన కల్పించటం, చిరు ధాన్యాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి డాక్టర్ సృజన, హెల్త్ సూపర్వైజర్, ఎఎన్ఎంలు, ఎమ్మెస్‌కెలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు సువర్చలా, నాగమణి, ధనలక్ష్మి పలువురు పాల్గొన్నారు.

భరతనాట్యం, కోలాటం

జగ్గయ్యపేట : పశ్చిమ కృష్ణాలోనే అత్యంత మహిమాన్వితమైన కలియుగ ప్రత్యక్ష దైవం మండలంలోని తిరుమలగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి గిరి ప్రదక్షణలో శనివారం భరత నాట్యం, కోలాటంతో దేవాలయ చైర్మన్ కొమరగిరి భరద్వాజ్ దంపతులు, ఆలయ కమిటీ, సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు.

లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానానికి బ్రహ్మానంద సరస్వతి స్వామీజీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి శనివారం శ్రీ నైమిశారణ్య పిఠాధి పతులు, హిందూ ధార్మిక సేవా సమితి వ్యవస్థాపకులు శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి స్వామిజీ విచ్చేశారు. దేవస్థాన కార్యనిర్వహణా ధికారిణి ఎస్.హేమలతా దేవి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఆలయ ప్రాంగణంలో స్వామీజీని సత్కరించి, ప్రసాదం అందజేశారు.

హుండీ ఆదాయం రూ.10,88 లక్షలు

ప్రజాశక్తి - గంపలగూడెం: జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన నెమలి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ హుండీని శనివారం లెక్కించినట్లు ఆలయ సహాయ కమిషనర్ సాంబశివరావు తెలిపారు. ఆరు హుండీలను లెక్కించగా రూ.10,88,562 లు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కావూరి శశిరేఖ, ఎస్‌బిఐ సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ స్వామి రామానంద సరస్వతి స్వామి ఆశీస్సులతో హెచ్ఐవి బాధిత పిల్లలకు మార్చి మాసానికి పౌష్టికాహారాన్ని శనివారం ట్రస్ట్ కార్యాలయంలో అందజేశారు. ఆ సంస్థ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్రస్టు సేవలు భవిష్యత్తులో కూడా కొనసాగించనున్నట్లు తెలిపారు. పస్తుతం ఆరు వేల రూపాయల విలువైన ఆహార సామాగ్రిని బాలలకు అందజేస్తున్నామని అన్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని తొర్రగుంటపాలెం మదీనా మజీద్‌లో పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ మొహిద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్‌లో కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి యువజన నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - కంచికచర్ల : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. కంచికచర్ల మండలం పెండ్యాల గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ.18 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ దష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడానికి కషి చేస్తున్నామన్నారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున రోడ్లు - డ్రైనేజీల నిర్మాణాలపై దృష్టిపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిస బడే హజరత్ నాయకులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

అవనిగడ్డలో ఉపకరణాలు అందజేస్తున్న శ్యామ్‌కిషోర్



ఘంటసాలలో ఉపకరణాలు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అవనిగడ్డ : పదో తరగతి విద్యార్థులకు పరీక్షలను పురస్కరించుకొని శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు తోట శ్యామ్ కిషోర్ నాయుడు అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, మోపిదేవి, చల్లపల్లి మండలాల్లోని 120 మంది విద్యార్థులతో పాటు సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో ఉండే మరో 65 మంది విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే పెన్నులు ప్యాడ్లు స్కేల్స్ శనివారం అందజేశారు. అవనిగడ్డ లోని సిద్ధార్థ ట్యుటోరియల్స్ లో 55 మందికి పరీక్షా ప్యాడ్లు స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి సాల్మన్ రాజు, సూపర్ గూడవల్లి తిలక్, నరసింహనాయుడు, మోపిదేవి కోటేశ్వరరావు, సాయి ఫణీంద్ర ,పసుపులేటి కష్ణ లాల్ రవి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల :** ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్ర తెలుగు యువత నాయకులు, ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న), జనసేన యువత ఆర్థిక సహాయంతో శనివారం పరీక్షా సామగ్రి ప్యాడ్స్ మరియు ఇతర స్టేషనరీ పంపిణి చేశారు. ఈ సందర్భంగా తాడికొండ చిన్న మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు వాయబోతున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రతిఒక్కరూ పరీక్షలు బాగా రాసి అందరూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై రానున్న రోజుల్లో ఉన్నత చదువులు చదివి మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కొల్లా రిచిత్, మాదాసు వినయ్, కోన హరీష్, తాడికొండ సాయి తేజ, జీళ్ళ శ్రీను, ముదిరాజుల కోటి, సొంశెట్టి నాగులు పాల్గొన్నారు.

జనన నమోదు ధృవపత్రం తప్పనిసరి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : 2023 అక్టోబర్ 1 తరువాత జన్మించిన వారికి జనన నమోదు దవపత్రం తప్పనిసరని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికా రులకు సూచించారు .రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రూప్- 1 సర్వీసెస్ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ, ఉపాధి హామీ, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. స్థానిక క్యాంపు కార్యాలయం(కలెక్టర్ బంగ్లా)నుండి జిల్లా కలెక్టర్ సిఎస్ గారి విసిలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనన, మరణ నమోదు (సవరణ) చట్టం 2023 గత ఏడాది అక్టోబర్ 1 నుండి అమల్లోకి వచ్చిందన్నారు. దీని ప్రకారం 2023 అక్టోబర్ 1 తరువాత జన్మించిన వారు పాఠశాలల్లో అడ్మిషన్లు, ఆధార్ నమోదు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్పోర్ట్ , ఓటు హక్కు నమోదు, వివాహ నమోదు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో నియామకాలు వంటి వాటికి జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత ఇప్పటివరకు నిర్వహించిన 281 క్యాంపుల్లో ఒక్కో క్యాంపులో సరాసరి 468 మందికి ఓపి వైద్య సేవలు అందించి రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్నట్లు తెలిపారు. మొత్తం 1,31,585 మందికి ఒపి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి. గీతాబాయి, డ్వామా పిడి జివి. సూర్యనారాయణ, ఎస్ఈ పి ఆర్ విజయకుమారి, తదితర అధికారులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గ పరిధిలోని మోపిదేవి కోడూరు మండలాలకు చెందిన నలుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చేతుల మీదుగా అందజేశారు. శనివారం పార్టీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మోపిదేవి మండలానికి చెందిన ముగ్గురు, కోడూరు మండలానికి చెందిన ఒకరికి మొత్తం నలుగురికి కలిపి రూ. 98000 రూపాయల విలువైన చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇన్చార్జ్ కడవకొల్లు నరసింహారావు, టీవీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, నియోజకవర్గం యువ నాయకులు సింహాద్రి వికాస్, మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, రాష్ట్ర వైసీపీ యువజన విభాగం సంయుక్త కార్యదర్శి గాజుల జయ గోపాల్ లబ్ధిదారులు పాల్గొన్నారు

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రమేష్ బాబు

గుడివాడ వైసిపి ఎన్నికల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కొడాలి నాని, సింహాద్రి చంద్రశేఖర్

వైసిపి ఎన్నికల కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : గుడి వాడలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని మచిలీపట్నం పార్లమెంట్ వైసీపీ ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్‌తో కలసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంక టేశ్వరరావు(నాని)లు ప్రారంభించారు. శనివారం స్థానిక ఏలూరు రోడ్డులోని సింధూర థియేటర్ సమీపంలో వైసిపి ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ అభయహస్తం నమోదు

ప్రజాశక్తి - గుడివాడ : కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద కుటుంబాలకు నెలకు ఇందిరమ్మ ఆభయహస్తం ద్వారా 5వేల రూపాయిలు అకౌంట్‌లోకి వేస్తారని గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జి శిష్టా దత్తాత్రేయులు అన్నారు. శనివారం స్థానిక 7వ వార్డులోని కొత్తపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెల్లరేషన్ కార్డు గల మహిళలచే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఇందిరమ్మ అభయ హస్తంలో వారి ఓటర్ ఐడి కార్డు నమోదును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వడ్డాది రాజేష్, తుమ్మల కాళీ, మహమ్మద్ ఆలీ, కసిరెడ్డి సత్యవతి, వడ్డాది శివకష్ణ తదితరులు పాల్గొన్నారు.

మల్లవల్లి ఇండస్ట్రియల్ సెజ్ నిర్వీర్యం : యార్లగడ్డ

మాట్లాడుతున్న యార్లగడ్డ వెంకట్రావు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: మల్లవల్లి పారిశ్రామికవాడలోని భూములతో వైసీపీ ప్రభుత్వం వ్యాపారం చేస్తోందని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఆరోపించారు. బాపుల పాడు మండలం మల్లవల్లి గ్రామంలోని ఇండస్ట్రియల్ అసోసియేషన్ ప్రతినిధుల ఆధ్వ ర్యంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మల్లవల్లి పారిశ్రామికవాడను పరిశీలించి ప్రతినిధులతో సమస్యలపై ముఖాముఖి నిర్వహించారు. టీడీపీ హయాంలో ఎకరానికి 16లక్షలకు భూమి కేటాయించి పరిశ్రమల ఏర్పాటుకు సహకరించారని, ప్రభుత్వం మారగానే ఒక్కసారిగా పెంచి ఎకరానికి 89.5 లక్షలు కట్టాలని లేకపోతే భూకేటాయింపులు రద్దు చేస్తామంటూ నోటీసులు జారీ చేశారని వివిధ పరిశ్రమల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ చేతగానితనం, వేధింపుల వల్ల రాష్ట్రవ్యాప్తంగా భారీ పెట్టుబడులు పెట్టే ప్రతిష్టాత్మక కంపెనీలే వెనకడుగు వేశాయని .రాష్ట్రానికి ఆర్థికంగా చేదోడుగా నిలచేలా టీడీపీ హయాంలో మల్లవల్లిలో రూపొందించిన మోడల్ ఇండస్ట్రియల్ పార్కును వైసీపీ నిర్వీర్యం చేసిందని యార్లగడ్డ వెంకట్రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల ప్రతినిధులతోపాటు మూసివేత యూనిట్ల యజమానులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు : సిఐ

ప్రజాశక్తి-ఉయ్యూరు : డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మైనర్లు రోడ్డుపై మితిమీరిన వేగంతో వాహనాలు నడిపితే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు తలితండ్రులను కూడా ముద్దాయిలుగా చేర్చుతామని ఉయ్యూరు పట్టణ సీఐ ఎండి హబీబ్ బాషా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణ పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మైనర్లు వాహనాలు అతివేగంగా నడుపుతూ ప్రమాదాలకు గురవుతూ ఎదుటివారిని కూడా గాయాల పాలు చేస్తున్నారని అన్నారు. ఇకపై మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనాథాశ్రమానికి కూరగాయల వితరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : అనాథ బాలలను అక్కున చేర్చుకుని విద్యా బుద్ధులు నేర్పి ప్రయోజకులుగా చేయడం మానవత్వానికి నిదర్శనమని ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు నర్రా సుధారాణి అన్నారు. తోట్లపల్లి హీల్ ప్యారడైజ్ అనాథబాలల ఆశ్రమానికి ఇన్నర్ వీల్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ.15 వేలు విలువచేసే కూరగాయలు శనివారం అందజేశారు. ఈసందర్భంగా సుధారాణి మాట్లాడుతూ హీల్ ప్యారడైజ్ పేరుతో అనాథ బాలలకు ఆశ్రయం కల్పించి విద్యాబు ద్దులు నేర్పిస్తున్న నిర్వాహకుల ఔదార్యం ఎనలేనిదన్నారు. క్లబ్ కార్యదర్శి అన్నే రాణి, సూర్యకుమారి, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ సేవలన్నీ ప్రజల ముంగిటకే అందుబాటులోకి వచ్చి సట్లు రాష్ట్ర నాటక ఆకాడమీ డైరెక్టర్ నక్క గాంధీ, ఎంపీపీ వై.నగేష్ అన్నారు. బాపులపాడు మండలంలోని ఆరుగొలను, ఓగిరాల, కానుమాలు, వీరవల్లి గ్రామంలో నిర్మించిన నూతన సచివాలయ భవనాలను సానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతులను కల్పించడమే ప్రధాన లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కషి చేస్తోందని అన్నారు.సంక్షేమ పథకాలతో ప్రతిఒక్కరికీ లబ్ధి చేకూరిందన్నారు. వైసిపితోనే పేద లకు అన్నివిధాల పూర్తి భరోసా దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొమరవల్లి గంగాభవాని, సర్పంచ్ పిల్ల అనిత, జేపీసీ కన్వీనర్ అవిరినేని శేషగిరిరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు గూడవల్లి రత్న సుధాకర్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోడే బోయినబాబి, ఏసీఎస్ అధ్యక్షురాలు అల్లాడితెరిసా, ఆత్మూరి బాలాజీ సచివాలయ కన్వీనర్ మోర్ల ఆంజనేయులు, పిల్లరామారావు,పంచాయతీ కార్యదర్శి శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.అలాగు కానుమోలు లో పిఎసిఎస్ అధ్యక్షుడు చిన్నల గణేష్ బాబు, సర్పంచ్ ఎనికెపల్లి సీతమ్మ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వీరవల్లిలో నూతన సచివాలయం ప్రారంభిస్తున్న నాయకులు

రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గ 53వ డివిజన్లో సుమారు రూ.5 లక్షలతో నాగోతివారి వీధి, గర్రెవారి వీధిలలో రోడ్ ఎత్తుపెంచి నూతన సిమెంట్ రోడ్ నిర్మాణానికి శనివారం కార్పొరేటర్ మహాదేవ్ అప్పజెరావు శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాగోతి గురు, పడాల రాజేష్, కంచి బాబు, గర్రె కొండా, జిల్లెళ్ల రామారావు, కర్రి గౌరి, ముదిలి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

యానాదుల గృహ ప్రవేశం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని 24వ వార్డు మిట్టగూడేనికి చెందిన జయంపు వెంకటేశ్వర్లు, జయింపు సైదమ్మ, చేవూరు పరమేశ్వరరావు, తదితరులు మొత్తం 11 మందికి టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ ఇళ్లు కట్టించి గృహప్రవేశం చేయించారు. యానాదులు కొంతమంది గుడిసెల్లో నివసిస్తుండగా వర్షం నీటికి మునిగిపోయేవి. వారిని పరామర్శించడానికి వెళ్లిన సమయంలో నిర్ణయం తీసుకున్న శ్రీరాం ఈ మేరకు గృహాలు నిర్మించి సుబ్బారావు, నూకల కుమార్ రాజాలతో కలిసి యానాదులచేత శనివారం గృహ ప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా శ్రీరాంకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం చిన్నబాబు, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, గుంజ ఏడుకొండలు, తిమ్మసర్తి రామారావు, ముళ్ళపూడి అప్పారావు, షేక్ అక్బర్, గుంజ లక్ష్మణుడు, వల్లపు శివరామ్, కుంభ కోటి, తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం పట్టణానికి చెందిన 60 మంది టైలర్లకు కుట్టు మిషన్లను రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దర్జీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. జగ్గయ్యపేటలో టైలర్స్ అసోసియేషన్ వారు సమావేశాలు నిర్వహించుకోవడానికి స్థానిక డిపో సెంటర్‌లో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కెడిసిసి బ్యాంకు ద్వారా 60 మంది సభ్యులకు సబ్సిడీపై కుట్టు మిషన్లు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, టైలర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ ఫెస్ట్‌లో అమ్రిత సాయి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన స్పోర్ట్స్ ఫెస్ట్‌లో కబడ్డీ, బాడ్మింటన్ విభాగాలలో సత్తా చాటి బహుమతులు కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ శనివారం అన్నారు. ఇటీవల యస్ ఆర్ యం యూనివర్సిటీ వేదిక గా, నిర్వహించిన జాతీయ స్థాయి స్పోర్ట్స్ ఫెస్ట్ కబడ్డీ విభాగం లో వివిధ రాష్ట్రాల నుండి మొత్తం 32 టీమ్స్ పోటీ పడగా, అమ్రిత సాయి కళాశాల కబడ్డీ జట్టు మొదటి స్థానం కైవసం చేసుకుందన్నారు. కె.ఎల్.యూనివర్సిటీ నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో కబడ్డీ విభాగంలో మొత్తం 40 జట్లు పోటీ పడగా అమ్రిత సాయి జట్టు రెండవ స్థానం కైవసం చేసుకుందన్నారు. అమ్రిత సాయి కళాశాల కబడ్డీ టీం మెంబెర్స్‌కు, టోర్నమెంట్ నిర్వాహకులు మొమెంటో, ప్రశంస పత్రాల తో పాటు నగదు బహుమతి, విన్నింగ్ కప్ అందజేశారన్నారు.. విఐటి యూనివర్సిటీ నిర్వహించిన పోటీలలో బాడ్మింటన్ విభాగం లో అమ్రిత సాయి విద్యార్థులు రన్నర్స్ గా నిలిచారని ప్రిన్సిపాల్ యమ్.శశిధర్ తెలిపారు.కార్యక్రమంలో గెలుపొందిన కబడ్డీ మరియు బాడ్మింటన్ టీం విద్యార్థులను సెక్రటరీ కరస్పాండెంట్ కె. రామ్మోహనరావు, ప్రిన్సిపాల్ డాక్యటర్మ్ శశిధర్, అకాడమిక్ డైరెక్టర్ పి.చిరంజీవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ ఎం.శ్రీదేవి, ఫీజికల్ డైరెక్టర్స్ పి.శ్రీనివాస రావు, పి.శివ రామ కృష్ణ, అన్ని విభాగాల అధిపతులు అభినందించారు.

గుణదల ఫ్లైవోవర్‌ను నిర్లక్ష్యం చేసిన వైసిపి, టిడిపికి బుద్ధిచెప్పండి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర నేత కాశీనాథ్

సంతకాలు సేకరిస్తున్న బాబూరావు, కాశీనాథ్, తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : గుణదల మూడు వంతెనల సెంటర్లో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని, నిధులు మంజూరు చేయాలని, కాల్వగట్ల వాసులకు పట్టాలు ఇవ్వాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని, కష్ణానది మంచినీరు అందించాలని కోరుతూ శనివారం సిపిఎం ఆధ్వర్యాన ఆందోళన నిర్వహించారు. స్థానిక ప్రజల నుండి సంతకాలు సేకరించారు. గతంలో ఉన్న టిడిపి, నేడు ఉన్న వైసిపి శాసనసభ్యుల తీరుపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి కాశీనాథ్ మాట్లాడుతూ బ్రిడ్జి సర్వే పేరుతో మరోసారి పాలకులు మోసం చేస్తున్నారని విమర్శించారు. జూన్ నుంచి పనులు ప్రారంభమవుతాయని అధికార పార్టీ నేతలు దగా చేస్తున్నారని పేర్కొన్నారు. ఫ్లైవోవర్ బ్రిడ్జి నిర్మాణంపై వైసిపి, టిడిపి నేతలతో బహిరంగ చర్చకు సిపిఎం సిద్ధంగా ఉందన్నారు. గుణదల ప్రాంతవాసులను, కాల్వగట్ల నివాసితులను వైసిపి, టిడిపి ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్నారు. 15 ఏళ్లలో మూడు ప్రభుత్వాలు, ఐదుగురు ముఖ్యమంత్రులు మారారని, ఐనా బ్రిడ్జి నాలుగు మొండి గోడలతోనే ఆగిపోయిందన్నారు. నిర్మాణం కోసం ఎట్టకేలకు స్థల సేకరణ చేసి, ఇళ్లు తొలగించారని, హడావిడి చేశారని, కానీ నిధులు కేటాయించలేదని అన్నారు. పైపెచ్చు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని వైసిపి ప్రజాప్రతినిధులు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం, రైల్వే శాఖకు వినతిపత్రాలు సమర్పించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏలూరు కాల్వ, రైవస్ కాల్వపై ఉన్న పాతా వంతెనలు శిథిలావస్థకు చేరాయన్నారు. బుడమేరుపై చప్టా గతంలో కూలిపోతే రిపేర్లు చేసి సరిపెట్టారని విమర్శించారు. దీంతో గుణదలే కాకుండా పాతబస్తీ, పాయకాపురం, కృష్ణా, ఏలూరు జిల్లాల నుండి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. బ్రిడ్జి నిర్మాణం కోసం అవిశ్రాంతంగా పోరాడుతున్న, దశాబ్దాలుగా కాల్వగట్ల వాసులకు అండగా నిలుస్తున్న సిపిఎంకు ఓటు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం నేతలు కోట కళ్యాణ్, టి ప్రవీణ్, షకీలా, అజయ్, సుబ్బారావు, లక్ష్మణ, సాగర్, వర్మ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ న్యాయవాది రాంప్రసాద్ సంఘీభావం తెలిపారు.

సింగ్‌నగర్‌లో ఇంటింటికీ పాదయాత్ర నిర్వహించారు. బాబూరావు మాట్లాడుతూ సింగ్‌నగర్‌లో ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉందని, సింగ్‌నగర్ అభివృద్ధి చెందాలంటే రెండో ఫ్లైఓవర్ నిర్మించాలంటే సిపిఎంకు మద్దతివ్వాలని కోరారు. చెత్త పన్నులు రద్దు, ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కారం, పాయకాపురం రాజీవ్ నగర్ శాంతినగర్లో మంచినీటి సమస్య తీరాలి అంటే సిపిఎంను, కమ్యూనిస్టులను బలపర్చాలని కోరారు. విజయవాడ నగరం అభివృద్ధి చెందాలంటే సిపిఎంకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. గంజాయి, బ్లేడు బ్యాచ్‌లను అరికట్టాలంటే డిస్నీలాండ్లో ఇంటి స్థలాలు కావాలన్నా వాటికి పట్టాలు కావాలన్నా పోరాడే యోధులు సిపిఎం నాయకులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు, అధ్యక్షులు కె.దుర్గారావు సిపిఎం రాష్ట్ర నాయకులు కే శ్రీదేవి సిపిఎం నాయకులు ఎస్‌కె.పేరు, రాంబాబు నాగేశ్వరరావు నజీముద్దీన్, చింతల శ్రీనివాస్ ఎం.బాబూరావు కమల రత్నకుమారి దేవి విజయ సాంబిరెడ్డి సెంట్రల్ సిటీ డివిజన్ ఇన్‌ఛార్జిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాగభూషణం సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కెబిఎన్ కళాశాల భౌతికశాస్త్ర విభాగాధిపతి సిహెచ్.నాగభూషణం కళాశాలకు అందించిన సేవలు అభినందనీయమని ఆ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అన్నారు. కెబిఎన్ కళాశాలలో 30 సంవత్సరాలుగా అధ్యాపకునిగా పని చేసిన భౌతిక శాస్త్ర విభాగాధిపతి సిహెచ్.నాగభూషణం స్వచ్ఛంధ పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా శనివారం జరిగిన అభినందన కార్యక్రమానికి తూనికుంట్ల శ్రీనివాసు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ కెబిఎన్ కళాశాలలో ఎంతో మంది విద్యావేత్తలు అధ్యాపకులుగా పని చేసి కళాశాల ప్రతిష్టను మరింతగా ఇనుమడింపజేశారన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ నాగభూషణం సుమారు 30 సంవత్సరాలుగా సేవలందించటం గొప్ప విషయమన్నారు. విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దిన నాగభూషణం భావి జీవితం చక్కగా సాగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పిఎల్ రమేష్, డాక్టర్ కే రామకష్ణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.భాగ్యకుమార్, పి.జి.డైరెక్టర్ ఎస్ వెంకటేష్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జి.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. కళాశాల యజమాన్యం, సిబ్బంది నాగభూషణంను ఘనంగా సత్కరించింది.

దుర్గమ్మకు బంగారు హారం అందజేత

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు రాయచూర్‌కు చెందిన ఈ.రమేష్, కుటుంబసభ్యులు శ్రీ అమ్మవారికి అలంకరణ నిమిత్తం కానుకగా 85 గ్రాములు బరువు గల బంగారు హారంను శనివారం ఆలయ అధికారులను కలిసి దేవస్థానమునకు కానుకగా అందజేశారు. వారికి ఆలయ వేద పడితులు వస్త్రాలు, ప్రసాదం అందజేశారు.

కొండపల్లి నూతన కమిషనర్‌గా శంకర్ నాయక్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సీపాలిటీ నూతన కమీషనర్‌గా వై.శంకర్ నాయక్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో కొండపల్లి లో పనిచేసిన వెంకటేశ్వర్లు బదిలీ అవ్వడంతో నూతన కమీషనర్ శనివారం బాధ్యతలు చేపట్టారు.

ఒపిఎస్‌ను పునరుద్ధరించే వారికే మా ఓటు : యుటిఎఫ్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో శుక్రవారం రాత్రి జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల యుటిఎఫ్ ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో ఓట్ ఫర్ ఓపిఎస్ ఉద్యమ చైతన్య యాత్ర సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఏ.సుందరయ్య , జిల్లా సహాధ్యక్షులు ఎం.కష్ణయ్య, జిల్లా కార్యదర్శులు జె.సుధానంద్, షేక్ హుస్సేన్ సాహెబ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా జగ్గయ్యపేట టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అక్రమ బదిలీలు రద్దు చేయాలని, పోరాటాల ద్వారా సాధించుకున్న కౌన్సిలింగ్ విధానాన్ని కొనసాగించాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఓటు ఫర్ ఒపిఎస్ ఉద్యమ చైతన్య యాత్ర సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ సుందరయ్య, యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు జి పల్లవి, జి ముక్తేశ్వరరావు, పెసరమల్లి వెంకటేశ్వర్లు, ఎన్ సుబ్రహ్మణ్యస్వామి, ప్రైమర్ సాహెబ్, రామారావు, ఏ నరసింహారావు పాల్గొన్నారు.

కళ్యాణమండపం ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని తొర్రగుంటపాలెంలో రూ.3.5 కోట్లతో నూతనంగా నిర్మించిన టిటిడి కళ్యాణ మండపాన్ని రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో టిటిడి కళ్యాణమండపం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. దశాబ్దాలుగా టిటిడి కళ్యాణ మండపం లేక ఎంతో ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజల కోసం తాను 2008లో స్థలాన్ని సేకరించి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. 2019లో నిధులు మంజూరు చేయించి ప్రారంభిం చామన్నారు.

ఇబ్రహీంపట్నం

రెడ్డిగూడెం

పోలీసుల కవాతు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ముఖ్య ప్రదేశాలలో డిసిపి అదిరాజ్ సింగ్ రానా కె.శ్రీనివాస రావు, హరికృష్ణ, పర్యవేక్షణలో విజయవాడ పశ్చిమ డివిజన్ ఏసిపి పి.మురళీకష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిదిలో మూలపాడు గ్రామంలో శివాలయం వద్ద నుండి త్రిలోచనపురం ఎంపీపీ స్కూల్ వరకు సుమారు 120 మంది సివిల్, ఏ.ఆర్ పారామిలటరీ బలగాలు వారితో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. సిఐ ఎం సత్యనారాయణ, ఎస్సైలు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం : మండలంలో సమస్యా త్మక గ్రామమైన మద్దులపర్వలో శనివారం కేంద్ర సాయుధ బలగాలు, పోలీస్ సిబ్బందితో సీఐ కిషోర్ బాబు పర్య వేక్షణలో ఎస్సై గోవింద్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ (ఇబ్రహీంపట్నం) తపాలా కార్యాలయంలో శనివారం జరిగిన ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆయాన్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యాన చీఫ్ డాక్టర్ బషీర్ అహ్మద్ మయుబ్ నాయకత్వంలో సిబ్బంది సాజిత్మని, అక్బర్, ఆమనిలు పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు. హాస్పిటల్ గౌరవ అధ్యక్షులు వావిలాల రజినీకాంత్ శర్మ పర్యవేక్షణలో జరిగిన ఈ క్యాంప్ ను సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసు నరసింహస్వామి ప్రారంభించారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని జూనియర్ సివిల్ జడ్జ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రావణి, ఎం.శోభారాణి ప్రారంభించారు. ఈ శిబిరంలో 150 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. స్మైల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కృష్ణ చైతన్య రెడ్డి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఈసీజీ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా కోర్టులో ఉచితంగా మజ్జిగ, పులిహోర పంపిణీ చేశారు.

మడ అడవులు ఆక్రమణ

- రొయ్యలు, చేపల చెరువులుగా సాగు చేస్తున్న వైనం
- పట్టించుకోని అటవీ, రెవెన్యూ అధికారులు

ట్రాక్టర్ ద్వారా చెరువు గట్లు వెడల్పు చేస్తున్న దృశ్యం

మడా అడవులను ఆక్రమించి చెరువులను తవ్విన దృశ్యం

ప్రజాశక్తి పెడన : వరదలు, తుఫాన్లు, సునామిల్లాంటి ప్రకతి విపత్తుల నుంచి ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడే మడ అడవుల చెట్లను సైతం నరికివేస్తున్నారు. నాయకుల అండదండలు, అధికారుల అలసత్వం తోడవడంతో సంబంధిత బడాబాబులు ఈ అక్రమాలకు పాల్పడు తున్నారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరములోని జరుగుతున్న ఈ తతంగాన్ని పట్టించుకోకపోవడం పలు శాఖల అధికారులకు పనితీరుకు అద్దం పడుతుంది. వివరాల్లోకి వెళితే నియోజకవర్గ పరిధిలోని జింజేరు గౌడ్ పాలెం, అచ్చయ్య వారి పాలెం గ్రామాల్లో మడ అడవులను సైతం నరికేసి రొయ్యలు, చేపల చెరువులుగా సాగు చేసుకుంటున్నారు. జింజేరు గౌడ్ పాలెం, అచ్చయ్యవారిపాలెం, రెవిన్యూ రికార్డులు ప్రకారం పెడన మండలంలోకి రాగా, బంటుమిల్లి మండలం మనిమేశ్వరం గ్రామంలోని 87వ సర్వే నెంబర్లు ఉండటంతో అధికారులను గందరగోళంలో చేస్తూ ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు. లజ్జబండ మురుగు కాల్వనుకు అనుకుని దాదాపు 40 ఎకరాలలో మడ అడవులను నరికి రొయ్యలు, చేపల చెరువులుగా తవ్వకాలు జరుగుతున్నాయి. అయితే ఇదంతా చూస్తున్న అటవీశాఖ, రెవిన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ చెరువులో తవ్వడానికి రెండు నెలల కాలంలో ముందే మడా అడవి చెట్లను నరికి వేశారు. వాటి మొదలు మొదలు కుళ్లిపోయిన తర్వాత చెరువుగట్లను మార్చి వాటిని ఆక్రమిస్తుంటారు. వాటిని కూలీలకు కట్టెల పొయ్యిలోకి వినియోగించుకునేందుకు విక్రయిస్తున్నారు. దీంతో ఆ ప్రాంతం ఖాళీ అవగానే ప్రోక్లైన్ల సహాయంతో ఈ చెరువులను తవ్వుతున్నట్లు తెలుస్తోంది. వీటి ద్వారా ఎంతో విలువైన ప్రభుత్వ భూములు నిర్వీర్యం కావడమే కాకుండా మానవజాతికి మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికే దాదాపు పదుల సంఖ్యలో చెరువు తవ్వుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అన్యక్రాంతం అవుతున్న మడా అడవులను, ప్రభుత్వ భూములను పరిరక్షించాలని అలాగే అనుమతులు లేకుండా తవ్వుతున్న ఈ చెరువుల బడా బాబులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై జింజర్ విఆర్ఓ నిమ్మగడ్డ రామదాసు ను వివరణ కోరగా అవి పాత చెరువులేనని, వాటిని మరమ్మతులు చేస్తున్నారని వివరణ ఇచ్చారు. మణిమేశ్వరం వీఆర్వో వికాస్ సంప్రదించగా సర్వే నెంబర్ 87 మాత్రమే తమ పరిధిలోకి ఉందని, దీనిలో గతంలోని చెరువులు ఉన్నాయని చెప్పారు.

శంకుస్థాపనలో పాల్గొన్న చైర్మన్ చలసాని ఆంజనేయులు

పాల ఉత్పత్తిదారుల సహకార సంఘ భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: పాడి రైతుల అభివద్ధి, సంక్షేమానికి కష్ణా మిల్క్ యూనియన్ కట్టుబడి ఉంటుందని చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. హనుమాన్‌జంక్షన్ క్లస్టర్ పరిధిలోని పెదపాటివాడిగూడెంలో మహిళా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘ భవన నిర్మాణానికి శనివారం నిర్వహించిన శంకుస్థాపనలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక పాలసేకరణ ధరతో పాటు సంవత్సరానికి మూడుసార్లు బోనస్ చెల్లిస్తూ పాడిరైతు కుటుంబాల ఆర్థికాభివద్ధే ధ్యేయంగా క షామిల్క్ యూనియన్ కషి చేస్తున్నదని అన్నారు. రైతు కుటుంబాలకు ప్రధాన ఆదాయ వనరుగా పాడిపరిశ్రమ రూపొందిందని అందుకే మహిళాపాడి రైతులకు ప్రోత్సహిం చేందుకు వివిధ పథకాల ద్వారా మేలుజాతి పశువుల కొనుగోలు, నిర్వహణలకు కష్ణామిల్క్ యూనియన్ సహకార మందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షు రాలు వి.సుగుణ, క్లస్టర్ మేనేజర్ కిలారు కిరణ్కుమార్, సూపర్వైజర్ వీరాంజనేయులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సేవకు స్ఫూర్తి లయనిజం

- లయన్స్ జిల్లా గవర్నర్ శంకర్ గుప్తా

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: సామాజిక అవస రాలను గుర్తించి సేవలందించడంతోపాటు విద్య, వైద్యం అందరికీ అందు బాటులో తీసుకు వచ్చేలా శాశ్వత సేవా కార్యక్రమాలు నిర్వహించడమే లయనిజం ముఖ్య ఉద్దేశం అని జిల్లా గవర్నర్ శంకర్ గుప్తా తెలిపారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ గవర్నర్ అధికారిక పర్యటన కార్యక్రమంలో భాగంగా స్థానిక అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 40లక్షల వ్యయంతో అభివద్ధి చేసిన లైన్స్ మల్టీ సర్వీస్ సెంటర్ ఏసీ హాల్ ను పరిశీలించి లయన్స్ క్లబ్ డిజిటల్ బోర్డును ఆయన ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించి పోటీల్లో విజేతలకు గవర్నర్ శంకర్ గుప్తా బహుమతి ప్రధానం చేశారు. శాశ్వత భవనం కలిగిన హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ద్వారా సేవలను మరింత విస్తతం చేయాలని కార్యవర్గానికి సూచించారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ 2024-25 నూతన కార్యవర్గాన్ని ప్రకటించి అభినందించారు. లయన్స్ జిల్లా కార్యదర్శి చక్రధర్, కోశాధికారి రామకష్ణ ప్రసాద్, జిఎటి వైస్ చైర్మన్ చెన్నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జాన్ బాబు, దుట్టా శ్రీనివాస్, సుధాకర్, రీజనల్ చైర్మన్ నందిగం వెంకటేశ్వరరావు, రీజనల్ సెక్రెటరీ అక్కినేని శ్రీనివాస్ ఫణీంద్ర, హనుమాన్ జంక్షన్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు చలసాని వెంకటేశ్వరరావు, కార్యదర్శి అక్కినేని రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న శంకర్ గుప్తా

సిఎఎను నిలుపుదల చేయాలని వినతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : సిఎఎ చట్టాలను కేంద్ర ప్రభు త్వం నిలుపుదల చేయాలని కోరుతూ మండల లౌకిక రాజ్యాంగ పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది. సిఎఎను కేంద్ర ప్రభుత్వం మళ్లీ తెరమీదకు తేవడం కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని సిపిఎం నాయకులు బి.వి శ్రీనివాస్ అన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాల యంలో అధికారులకు వినతి పత్రాన్ని శనివారం అందజేశారు. వారా పాపారావు, అంగన్వాడి సంఘం నాయకురాలు పి జయలక్ష్మి, పి.సురేష్ బాబు పాల్గొన్నారు.

గన్నవరంలో స్వీట్స్ తినిపించుకుంటున్న వైసీపీ నాయకులు

వంశీ కార్యాలయం వద్ద సంబరాలు

ప్రజాశక్తి-గన్నవరం : వైఎస్ఆర్సిపి గన్నవరం నియోజకవర్గ అభ్యర్థిగా పల్లభి వంశీ మోహన్ పేరును ప్రకటించడంతో శనివారం పార్టీ కార్యాలయం వద్ద శ్రేణులు సందడి చేశారు. వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, జడ్పిటిసి ఎలిజిబెత్ రాణి, పార్టీ నాయకులు మేచినేని బాబు, ఆర్. వెంకటేశ్వరరావు, నీలం బాలు, అరుణ కుమారి, పండుమ్మ, తదితరులు పాల్గొని టపాసులు కాల్చి సందడి చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోట వెంకయ్య మాట్లాడుతూ.. గన్నవరం నియోజకవర్గంలో మరోసారి వల్లభనేని వంశీ గెలుపు ఖాయమని చెప్పారు. జగన్ ఆధ్వర్యంలో రాష్ట్రం, గన్నవరం నియోజకవర్గం వంశీ ఆధ్వర్యంలో అభివద్ధి చెందడం జరుగుతోందన్నారు.

పేర్ని నాని అవినీతిని వెలికితీస్తాం : కొల్లు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కొడుకుని అందలం ఎక్కించడం కోసం మచిలీపట్నం నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తున్న పేర్ని నానికి రాబోయే ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర హెచ్చరించారు. శనివారం టీడీపీ, జనసేన నేతలతో కలిసి స్థానిక నియోజక వర్గ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో రవీంద్ర మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడటం అంటే పేద ప్రజలను మోసం చేయడమేనా చెప్పాలన్నారు. పేర్ని నానిలా తాను అర్ధరాత్రి సమయాల్లో పేద ప్రజలకు దొంగ పట్టాలు ఇవ్వలేదన్నారు. తాను ధైర్యంగా పట్టపగలే నిజమైన పట్టాలు పంపిణీ చేశానన్నారు. పేర్ని నాని కేవలం ఓటమి భయంతో నాపై అవాకలు చవాకలు పేలుతున్నాడన్నారు. ఐదేళ్లు మంత్రిగా, గతంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా బందరుకి ఏమైనా చేసావా ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో నువ్వు చేసిన అవినీతి అక్రమాలను వెలుగులోకి తెచ్చి దీనిపై సీబీఐ ఎంక్వయిరీ కోరి చట్టపరంగా శిక్షించి తీరుతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ రామకష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం వి బాబా ప్రసాద్, జనసేన నగర అధ్యక్షులు గడ్డం.రాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి మోపిదేవి : వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల మనస్సులు గెలుచుకున్నారని సర్పంచ్ మోర్ల జ్యోత్స్న అన్నారు. మోపిదేవి మండల పరిధిలోని మోపిదేవి లంక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శనివారం 26 మందికి ఇళ్ల పట్టాలను జ్యోత్స్న పంపిణీ చేశారు. పేదలకు శాశ్వత పట్టాలను పంపిణీ చేయడం సంతోషదాయకమని మోర్ల శ్రీనివాసరావు అన్నారు. విఆర్ఓ మత్తి గోపాలకష్ణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మోర్ల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొరిపర్తి ధనుంజయరావు పాల్గొన్నారు.

రోడ్లపైనే పశువులు : వాహనదారులకు ఇక్కట్లు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్లో ఆవులు, ఆంబోతులు వీర విహారం చేయడంతో ప్రజలు, వాహన దారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. శనివారం సాయంత్రం రెండు ఆంబోతులు, 12 ఆవులు ప్రధాన రహదారి మధ్యలో నిలచిపోవడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. అంతేగాక రెండు ఆంబోతులు కొట్లాడుకోవడంతో ప్రజలు, వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి శాశ్వత పరిష్కారం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రూప్-1 పరీక్షకు గుర్తింపుకార్డు తప్పనిసరి : జెసి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపిపీఎస్సీ) ఆదివారం జరిగే గ్రూప్-1 పరీక్షకు బయో మెట్రిక్ విధానం లేదని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ , ఏపీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష జిల్లా కో - ఆర్డినేషన్ అధికారి గీతాంజలి శర్మ శనివారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు (ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి కార్డ్, మొదలైనవి) తీసుకురావాలని, ఆయా గుర్తింపు కార్డును పరిశీలించిన తర్వాత పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను అనుమతించునున్నట్లు ఆమె తెలిపారు.

పశ్చిమలో జనసేన శ్రేణుల ధర్నా

పశ్చిమలో చతుర్ముఖ పోటీ : పోతిన ప్రకటన

పవన్ కళ్యాణ్ ఫొటోతోనే ప్రచారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీటును జనసేనకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆ పార్టీ శ్రేణులు నిరసనలు కొనసాగించాయి. పశ్చిమ సీటును పోతిన మహేష్‌కు కేటాయించాలని వన్‌టౌన్లోని మోతి మసీదు పక్కన, తోటకూర దొడ్డి స్థలంలో జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు, వీర మహిళల ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ తమకు జరిగిన కుట్ర కోణాన్ని ఛేదించడానికే ధర్నా చేపట్టామన్నారు. పార్టీ ఆవిర్భావం నుండీ తాను చాలా కష్టపడ్డానని, పవన్ కళ్యాణ్ ఆహ్వానిస్తేనే పార్టీలోకి వచ్చానని చెప్పారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేశానన్నారు. అధికార పార్టీ అవినీతిపై బలంగా పోరాటం చేశానని చెప్పారు. ఈ పోరాటంలో ఎన్నో కేసులను సైతం ఎదుర్కొన్నానని వివరించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రెండో జాబితాలో తనకు సీటు కేటాయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. దీనికి సాక్ష్యం లింగమనేని రమేషేనని చెప్పారు. కానీ మూడు రోజుల క్రితం తనకు సీటు లేదని, పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించామని పవన్ కళ్యాణ్ చెప్పడం సమంజసం కాదన్నారు. ఏమైనా పశ్చిమ నియోజకవర్గంలో తాను తప్పకుండా పోటీ చేస్తానని తేల్చిచెప్పారు. పవన్ కళ్యాణ్ ఫొటోతోనే ఎన్నికల ప్రచారానికి వెళ్తానన్నారు. తనకు సీటు కేటాయించకపోతే పశ్చిమ నియోజకవర్గంలో చతుర్ముఖ పోటీ జరుగుతుందన్నారు. తాను 45 వేల ఓట్లతో విజయం సాధిస్తానని చెప్పారు.

దేశ, రాష్ట్ర భవిష్యత్తుకు ఈ ఎన్నికలే కీలకం

(మొదటి పేజీ తరువాయి)

పార్టీలతోపాటు పరోక్షంగా మద్దతునిస్తూ, అత్యంత నిరంకుశంగా పాలన చేస్తున్న వైసిపిలను వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఎన్‌డిఎ-బిజెపి కూటమికి ఎన్నికల్లో టిడిపి, జనసేన బహిరంగంగా మద్దతునిస్తున్నాయని, ఒకవేళ కూటమి గెలిస్తే దానికి వైసిపి కూడా మద్దతు నిస్తుందన్నారు. ఇటువంటి నకిలీపోరాటం చేసే పార్టీలను సాగనంపాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ఎన్‌డిఎకు ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టులు, ఇతర లౌకిక పార్టీలు కలిసి ఇండియా వేదికగా ఏర్పడి ఎన్నికలకు వెళ్తుంటే బిజెపి-మోడీ కూటమి భయపడుతోందన్నారు. దీంతో దేశ వ్యాప్తంగా ఏ పార్టీ వచ్చినా కూటమిలో చేర్చుకునే పనిలో బిజెపి నేతలు నిమగ్నమయ్యారన్నారు. ఈ నేపథ్యంలో టిడిపి, జనసేన పార్టీలు కూడా దృతరాష్ట్రుని కౌగిలిలోకి వెళుతున్నాయన్నారు. భవిష్యత్తులో టిడిపి బతికి బట్టకట్టలేదని, దానిని బిజెపి మింగేస్తుందని హెచ్చరించారు. రాజ్యాంగాన్ని సమూలంగా మార్చివేసి, మనువాదం ప్రకారం పాలన చేస్తామని స్వయంగా బిజెపికి చెందిన పలువురు ఎంపిలే బహిరంగంగా మాట్లాడుతున్నారని, అలాగే జమిలీ ఎన్నికలు జరుపుతామంటున్నారని, అందుకు అన్ని రకాలుగా రంగం సిద్ధం చేసుకుంటున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో దేశ భవిష్యత్ ప్రమాదంలో పడుతోందన్నారు. ఈ నేపథ్యంలో సిపిఎం, కమ్యూనిస్టు శ్రేణులు, అభిమానులు ప్రజలను చైతన్యపరిచి బిజెపిని, దాని కూటమిని, వైసిపిని ఓడించాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ "విజయవాడను మార్చుదాం" అనే నినాదంతో సెంట్రల్ నియోజకవర్గంలో పోటీచేస్తున్న సిపిఎంను గెలిపించి, అసెంబ్లీకి పంపితే ప్రజల గొంతును వినిపించి వారి సమస్యలను పరిష్కరించుకోవడానికి వీలవుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు కె శ్రీదేవి మాట్లాడారు. పార్టీ శ్రేయోభిలాషులు గోళ్ల నారాయణరావు, డాక్టర్ సురేంద్ర, శ్రీశ్రీ ప్రింటర్స్ అధినేత విశ్వేశ్వరరావు, న్యాయవాది రమేష్, కొండలరావు, వై సుబ్బారావు, సుంకర నాగభూషణం తదితరులు సిపిఎం విజయానికి తమ శక్తి మేరకు కృషి చేస్తామన్నారు. సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు వక్తలను వేదికమీదకు ఆహ్వానించగా, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, కోటా కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు బోయి సత్యబాబు, పి కృష్ణ, కె.దుర్గారావు, టి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాదులు, సందేహాలకు కలెక్టరేట్లో కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని, టోల్ ఫ్రీ నెంబర్ 1950తో పాటు 08672 252533 నంబర్లకు ఎవరైనా కాల్ చేయవచ్చన్నారు. పోటీ చేసే అభ్యర్థులు రాజకీయ ప్రచార ప్రకటనలు కోసం కలెక్టరేట్లోని ఎంసిఎంసి విభాగం నుంచి ముందస్తు అనుమతి పొందాలన్నారు. జెసి గీతాంజలి శర్మ మాట్లాడుతూ 24 గంటల్లో ప్రభుత్వ భవనాలలో ఉండే రాజకీయ పార్టీల ప్రతినిధుల పోస్టర్లు, 48 గంటల్లో బహిరంగ ప్రదేశాలు, 72 గంటల్లో ప్రైవేట్ ప్రదేశాలలోని పోస్టర్లు, పార్టీల జెండాలు తొలగిస్తామన్నారు. చట్ట విరుద్ధంగా పంపిణీ చేసే వస్తువులను ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా సీజ్ చేస్తామన్నారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT VIJAYAWADA
Arbitration Claim Petition No. 34/2023

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Asst. Divisional Manager, Bandar Road Branch, Vijayawada.
...Disputant

And

Rayapati Kanaka Durga & Others
...Opponents

Notice to Opponents 1 & 3
1. Rayapati Kanaka Durga,
W/o. Rama Krishna,
R/o. H. No. 8-91, Poranki Road,
Near ZPHS School, Opp. Andhra Bank A.T.M , Nidamanuru Village,
Vijayawada, NTR District.
(Opponent No.1)

3. Venigalla Ramesh Babu,
S/o. Narayana, Employee, K.C.P. Sugar Industries, Vuyyuru, R/o. Donepudi Village, Kolluru Mandal, Guntur District.
(Opponent No.3)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to both of you and posted the case to 23-03-2024 for your appearance. So both of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on 23-03-2024 at 10-30 A.M. in person or through your Advocate, failing which thematter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 23-03-2024

A. Prasoon Kumar,
Advocate
Vijayawada

ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయి. జనవరిలో ప్రకటించిన తుది జాబితా ప్రకారం ఎంపి నియోజకవర్గాల్లో 15,18,255 మంది ఓటర్లు ఉన్నారు. పురుష ఓటర్లు 7,37,394 మంది, మహిళా ఓటర్లు 7,80,796 మంది, ఇతరులు 65 మంది ఉన్నారు. పురుషులతో పోలిస్తే మహిళా ఓటర్లు 43,402 మంది అధికంగా ఉన్నారు. 1763 పోలింగ్ బూత్‌లలో ఓట్లు వేయాల్సి ఉంటుంది. 18-19 సంవత్సరాల మధ్య ఉండి కొత్తగా ఓటు హక్కుపొందిన వారి సంఖ్య 28,902గా ఉంది. 80 సంవత్సరాలకుపైబడిన ఓటర్లు 25,542 మంది ఉన్నారు. నామినేషన్ల స్వీకరణ వరకు ఓట్లు చేరడానికి అవకాశం ఉంది. ఈ క్రమంలో ఓటర్ల సంఖ్యలో స్వల్ప మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది.

మహారాజశ్రీ మంగళగిరి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), మంగళగిరి,
E.P.No.16/2023 in O.S.No.55/2014

Between:
భూనము భాస్కరరావు ...డి.హెచ్.ఆర్
మరియు
1.మామిడి సీతా దేవి(Died)
2.మామిడి వెంకట పార్థసారధి మరియు వగైరాలు ...జె.డి.ఆర్స్

టు:-(జె.డి.ఆర్స్)
1)మామిడి వెంకట పార్థసారధి అప్పారావు తండ్రి: లక్ష్మీ నారాయణ, నివాసం: డోరు నెం:5-94/1, సరస్వతి పబ్లిక్ స్కూలు రోడ్, రామవరప్పాడు, విజయవాడ రూరల్ మండలం, యన్.టి.ఆర్.జిల్లా. **(జె.డి.ఆర్-2)**
2)డాక్టర్ మామిడి వెంకటేశ్వరరావు తండ్రి: యం.వి.పి.అప్పారావు, నివాసం: డోరు నెం: 21-262, నోబుల్ కాలనీ, మచిలీపట్నం, కృష్ణా జిల్లా. **(జె.డి.ఆర్ నెం:5)**
3) సంగశెట్టి దుర్గా భవాని భర్త: సంగశెట్టి వెంకట రమణా రావు, నివాసం: క్వార్టర్ నెం:UD/LD 115 A-కాలని, వెంకటేశ్వరస్వామి గుడి వద్ద, ఇబ్రహీం పట్నం, యన్.టి.ఆర్. జిల్లా. **(జె.డి.ఆర్ నెం:6)**

పై నెంబరు ఎగ్జిక్యూషన్ పిటీషన్ (E.P) లో జె.డి.ఆర్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారు నోటీసులు జారీ చేయు నిమిత్తం ఈ పేపరు ప్రకటన ద్వారా ది.26-4-2024 వ తేదీన వాయిదా వేసి యున్నారు. కావున సదరు జె.డి.ఆర్స్ అయిన మీరు పై తెలియపరచిన తేదీన పైన సూచించిన శ్రీ కోర్టువారి ఎదుట ది.26-4-2024 వ తేదీన ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షము నందు తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారము

ఇట్లు
వాయిదా: ది.26-4-2024 **దొడ్డక బ్రహ్మయ్య, (న్యాయవాది)**
తేది:15-03-2024

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT VIJAYAWADA
Arbitration Claim Petition No. 32/2023

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Asst. Divisional Manager, Jaggayyapeta Branch, Krishna District.
...Disputant

And

Puvvadi Brahmaiah & Others
...Opponents

Notice to Opponents 1 & 3
1. Puvvadi Brahmaiah,
S/o. Seshaiah, R/o. H. No. 2-107, Boddurai Street, Vatsvai Post and Mandal, NTR District.
(Opponent No.1)

3. Amarlapudi Prabhakara Rao,
S/o. Santhaiah, R/o. H.No. 6-873/3, Venkatagirigutta, Jaggayyapet, NTR District.
(Opponent No.3)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to both of you and posted the case to 23-03-2024 for your appearance. So both of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on 23-03-2024 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 23-03-2024

A. Prasoon Kumar,
Advocate
Vijayawada

చెక్‌బుక్ పోయినది

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ డి వి ఆర్ కాలనీ వాస్తవ్యులు బంగారు శ్రీనివాసరావు సంబంధించి ఎటువంటి వ్యాపార లావాదేవీలు జరగనటువంటి చెక్ బుక్ పోయినది. నందిగామ స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచి లో ఖాతా నంబర్. Ac:33377266559. ఆదార్ నెం. 5008 9869 3006. చెక్ బుక్ లోని 839216-839315, 839021-839120 మద్య గల 100 చెక్స్ జిరాక్స్ నిమిత్తము నందిగామ గాంధీ సెంటర్ కు బైక్ పై వస్తుండగా మార్గ మద్యలో జారి పోయినవి. సదరు చెక్ బుక్ దొరికిన వారు సెల్ నెం. 8186841895, 9963676866 నెటంబర్లకు పోన్ చేసి ఇవ్వగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ కోర్టు, కృష్ణాజిల్లా, మచిలీపట్నం.
I.P. No. 4/2019

Between :
Koka Venkata Murali .... Petitioner
Vs
Talavi Venkata Gopala Krishna Prasad .... Respondent

Summons to the Respondent :
Talavi Venkata Gopala Krishna Prasad, Age : 64 yrs, S/o Late. Venkata Manikyala Rao, R/o Machilipatnam, Krishna District ..... Respondent.

మీకు తెలియజేయునది ఏమనగా పిటీషనర్ మీ పై ఇన్‌సాల్వెన్సీ పిటీషన్ పై కోర్టునందు దాఖలు చేసియున్నారు. కోర్టు నుండి మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిన మీరు ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించినందున మీకు తెలియజేయునది ఏమనగా మీరు ఉదయం 10-30 గం.లకు తేది : 4-4-2024 న పై కోర్టు నందు హాజరై మీ సమాధానం తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(బై ఆర్డర్ ఆఫ్ కోర్టు)
V.J.M. Lohiya, (Jithendra)
Advocate,
Machilipatnam.

గ్రామ పంచాయతీ కార్యాలయం, కుందేరు

టెండర్ ప్రకటన తేది: **17-03-2024**

కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, కుందేరు గ్రామపంచాయతీ నందు ఈ క్రింది వివరించిన పనులు చేయుటకుగాను ఆసక్తిగల వారి నుండి ది. 23-03-2024 తేదిన ఉదయం 11-00 గంటల నుండి 11-.30 ని॥ల వరకు ఈ దిగువ సంతకము చేసిన వారి నుండి సీల్డ్ టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నము 01-30 ని॥లకు అప్పటికి హాజరైన టెండరుదారులు సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పని వేళల యందు తెలుసుకొనవలెను.

వ.నెం.	పని వివరము	పని కాలం	ధరావత్తు
1.	ట్యాంకు ఆపరేటర్ (1)	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ. 500/-
2.	పారిశుద్ధ్యం పనివారు (5)	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ. 500/-
3.	ఎలక్ట్రిషియన్ (1)	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ. 500/-

గమనిక: 1. గతంలో పని చేసిన వారికి ముందుగా ప్రాధాన్యత ఇవ్వబడును.
2. గ్రామపంచాయితీ నిధుల నిల్వను బట్టి జీతాలు ఇవ్వబడును.
3. టెండర్ స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏకారణము లేకుండా రద్దు చేయు అధికారము గ్రామపంచాయితీకి కలదు.

సం॥ బి.వెంకటేశ్వరరావు,
పంచాయతీ కార్యదర్శి (ఇన్‌ఛార్జి)
గ్రామపంచాయతీ, కుందేరు

సం॥ కలకోట రాధిక
సర్పంచ్,
గ్రామపంచాయతీ, కుందేరు

పెంటేలవారిగూడెం గ్రామపంచాయతీ

వత్సవాయి మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

టెండరు నోటీసు తేది : **2-3-2024**

యన్.టి.ఆర్. జిల్లా, వత్సవాయి మండలం, పెంటేలవారి గూడెం గ్రామపంచాయతీ ఏరియాలో కాంట్రాక్టు పద్ధతిపై ది.01-04-2024 నుండి 31-3-2025 వరకు మంచినీటి సరఫరా పనులు, వీధి దీపాల రిపేరు పనులు, శానిటేషన్ పనులు చేయుటకు గాను 3 మంది వ్యక్తుల సేవలు వినియోగించు కొనుటకు గాను ది. 27-3-2024న ఉదయం 10-00 గం.ల నుండి మధ్యాహ్నం 12-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యదర్శిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. రాబడిన టెండర్లను హాజరైన టెండరుదార్ల సమక్షంలో అదేరోజు మధ్యాహ్నం 3-00 గం.లకు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు కార్యాలయం పనిచేయు వేళలల్లో అడిగి తెలుసుకొన వచ్చును.

వ.నెం.	పని వివరములు	కావల్సిన వ్యక్తులు	కాలపరిమితి	డిపాజిట్
1.	మంచినీటి సరఫరా పనులు	1	1-04-2024 నుండి 31-03-2025 వరకు	1000/- అక్షరాల ఒక వెయ్యి రూపాయలు
2.	వీధి దీపాల రిపేర్ పనులు	1		
3.	శానిటేషన్ పనులు	1		

నోట్ : 1) గతంలో అనుభవము ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చేయబడును.
3) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు గ్రామపంచాయతీకి అధికారము కలదు.

సం/- వద్దె పరమయ్య,
సర్పంచ్,
పెంటేలవారిగూడెం గ్రామపంచాయతీ

సం/- దుక్కె రంగారావు
పంచాయతీ కార్యదర్శి
పెంటేలవారిగూడెం గ్రామపంచాయతీ

పోలంపల్లి గ్రామపంచాయతీ

వత్సవాయి మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

టెండరు నోటీసు తేది : **2-3-2024**

యన్.టి.ఆర్. జిల్లా, వత్సవాయి మండలం, పోలంపల్లి గ్రామపంచాయతీ ఏరియాలో కాంట్రాక్టు పద్ధతిపై ది.01-04-2024 నుండి 31-3-2025 వరకు మంచినీటి సరఫరా పనులు, వీధి దీపాల రిపేరు పనులు, శానిటేషన్ పనులు చేయుటకు గాను 3 వ్యక్తుల సేవలు వినియోగించు కొనుటకు గాను ది. 26-3-2024న ఉదయం 10-00 గం.ల నుండి మధ్యాహ్నం 12-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యదర్శిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. రాబడిన టెండర్లను హాజరైన టెండరుదార్ల సమక్షంలో అదేరోజు మధ్యాహ్నం 3-00 గం.లకు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు కార్యాలయం పనిచేయు వేళలల్లో అడిగి తెలుసుకొన వచ్చును.

వ.నెం.	పని వివరములు	కావల్సిన వ్యక్తులు	కాలపరిమితి	డిపాజిట్
1.	మంచినీటి సరఫరా పనులు	1	1-04-2024 నుండి 31-03-2025 వరకు	1000/- అక్షరాల ఒక వెయ్యి రూపాయలు
2.	వీధి దీపాల రిపేర్ పనులు	1		
3.	శానిటేషన్ పనులు	1		

నోట్ : 1) గతంలో అనుభవము ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చేయబడును.
3) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు గ్రామపంచాయతీకి అధికారము కలదు.

సం/- మాదుగుల లాజరు
సర్పంచ్,
పోలంపల్లి గ్రామపంచాయతీ

సం/- దుక్కె రంగారావు
పంచాయతీ కార్యదర్శి
పోలంపల్లి గ్రామపంచాయతీ

పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు

• ఘనంగా 123వ జయంతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు శనివారం స్థానిక క్యాంపు కార్యాలయం (కలెక్టర్ బంగ్లా) లో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయులని కొనియాడారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి గీతాబాయి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి- మచిలీపట్నం రూరల్ :** భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు అని కష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్‌బాబు కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భముగా ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య కె సుందర కష్ణ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాంబాబు, ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డా శ్రావణి, ఆచార్య ఎన్ ఉష, ఆచార్య మారుతి, సహ ఆచార్యులు డా నవీన లావణ్య లత, డా వీర బ్రహ్మాచారి, సహాయ ఆచార్యులు డా రామ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** వాసవి క్లబ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యం లో వాసవి చౌక్ సెంటర్ లోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అలాగే స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల పరిషత్ సిబ్బంది పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథి డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి ఎన్ బి సుదర్శన్ పాల్గొని దాత వైస్ ప్రెసిడెంట్ కపుల్స్ విద్యాసంకల్ప్ చిట్టూరి శ్రీనివాసరావు సహకారంతో రంగా అండ్ కో ఫ్యాన్సీ షాప్ వద్ద చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ అధ్యక్షులు అనిల్, వైస్ ప్రెసిడెంట్ ఎం జి వి వి గుప్తా , బెజవాడ శ్రీనివాసరావు,వాసవియాన్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్:** ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు మహాపురుషుడని ఇన్చార్జి హెచ్ఎం దారపురెడ్డి భాస్కరరావు కొనియాడారు. బాపులపాడు మండలం రేమల్లె గ్రామంలోని హైస్కూల్లో శనివారం పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఆవరతణకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని, ఆయన పోరాట స్ఫూర్తి విద్యార్థులకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెలమర్తి రవిబాబు, రాజేష్, వెం కటకుమారి, పద్మ, రాజశేఖర్, తదితరులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు అవనిగడ్డలో ఘనంగా నిర్వహించారు శనివారం వైసిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలదండలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం ఛానల్ ఇంచార్జ్ కడపకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతీ దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు రమేష్, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్, అవనిగడ్డ ఉపసర్పంచ్ కోడూరు సత్యనారాయణ, లంకమ్మ అమ్మవారి టెంపుల్ చైర్మన్ అన్నపురెడ్డి రామదాసు తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో...

అవనిగడ్డలో నివాళులర్పిస్తున్న ఎంఎల్ఏ రమేష్‌బాబు

గుడ్లవల్లేరు మండలంలో...

మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో పరిహారం పత్రాలు అందిస్తున్న దృశ్యం

లోక్ అదాలత్‌లో 3,359 కేసులు రాజీ

• జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ అరుణ సారిక తెలిపారు. ఉమ్మడి కష్ణాజిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 3,359 కేసులు రాజీ ద్వారా పరిష్కారం చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా 41 లోక్ అదాలత్ బెంచ్లు ఏర్పాటు చేసి కేసులు రాజీ ద్వారా పరిష్కారం చేయగా వీటిలో 06 బెంచ్‌లను మచిలీపట్నం కోర్టు ఆవరణలో నిర్వహించినట్లు తెలిపారు. 2116 క్రిమినల్ కేసులు, 280 సివిల్ కేసులు, 585 136 చెక్ బౌన్స్ కేసులు పరిష్కరించారు. మోటార్ వాహన ప్రమాద క్లెయిమ్ లకు గాను రూ. 6.8 కోట్లు నష్టపరిహారంగా ఇచ్చుటకు ఇన్సూరెన్స్ కంపెనీలు అంగీకరించాయన్నారు. మచిలీపట్నం కోర్టులలో 670 కేసులు, విజయవాడ కోర్టులలో 1560 కేసులు, గుడివాడ కోర్టులలో 105 బికేసులు, నందిగామ కోర్టులలో 174 కేసులు, నూజివీడు కోర్టులలో 190 కేసులు, మైలవరం కోర్టులలో 104 కేసులు, జగ్గయ్యపేట కోర్టులలో 90 కేసులు, బంటుమిల్లి కోర్టులలో 19 కేసులు, కైకలూరు కోర్టులలో 111 138 కేసులు, తిరువూరు కోర్టులలో ్న కేసులు, గన్నవరం కోర్టులలో 89 కేసులు, అవనిగడ్డ కోర్టులలో 28 కేసులు, మొవ్వ కోర్టులలో 42 కేసులు, ఉయ్యూరు కోర్టులలో 39 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె వి.రామ కష్ణయ్య ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయలోక్ అదాలత్లో 39 కేసులు జూనియర్ సివిల్ జడ్జి కె శ్రీహరి పరిష్కరించారు. ఇందులో 32 క్రిమినల్ కేసులు, 5 సివిల్, 2 పిఎల్సీ కేసులు పరిష్కరించారు. లోక్‌అదాలత్ సభ్యులు తిరుమలరావు, నాగేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపిచంద్, సీనియర్ న్యాయ వాధులు చంటిబాబు, రాంబాబు పాల్గొన్నారు.



నూతన వధూవరులకు పెండ్లికానుక అందజేస్తున్న దృశ్యం

పెండ్లి కానుక అందజేత

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి మండలంలోని వెంకటాపురం గ్రామంలో వేంచేసి ఉన్న హనుమాన్ లక్ష్మణ సమేత సీతకోదండ రామస్వామి దేవాలయంలో వివాహం చేసుకున్న నూతన వధూవరులైన లక్ష్మీ దుర్గ, గోపికష్ణ లకు పదివేల రూపాయలు నగదును పెండ్లి కానుకగా అందజేశారు. రామాలయంలో వివాహం చేసుకొన్న టువంటి నూతన వధూవరులకు వెంకటాపురం గ్రామానికి చెందిన కోనేరు వెంకటరామయ్య చారిటబుల్ ట్రస్ట్ తరపున ట్రస్ట్ వ్యవస్థాపకులు కోనేరు సరోజిని 10 వేల రూపాయలు వధూవరులకు కానుకగా అందజేయడం ఆనవాయితీ. రేపల్లె మండలం ఇసుకపల్లి గ్రామానికి చెందిన వల్లభనేని రామారావు కుమార్తె లక్ష్మీ దుర్గ, రేపల్లె మండలం రేపల్లె గ్రామానికి చెందిన కొప్పుల రామేశ్వరరావు కుమారుడు గోపికష్ణ ల వివాహం శనివారం ఉదయం వెంకటాపురం గ్రామంలోని రామాలయం నందు జరిగింది. వివాహం చేసుకొన్నటువంటి నూతన వధూవరులకు దేవస్థానము తరఫున కోనేరు వెంకటరామయ్య చారిటబుల్ ట్రస్ట్ వారు నగదును అందజేశారు. దేవస్థానమునందు వివాహం చేసుకున్న వధూవరులకు వెంకటరామయ్య చారిటబుల్ ట్రస్ట్ తరపున పెండ్లి కానుకను గడిచిన 10 సంవత్సరాలు అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు తెలియజేశారు.

గృహాల బిల్లులు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలో ఎన్టీఆర్ గృహాలు నిర్మించుకున్న వారికి బిల్లులు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో సూపరిండెంట్ కు వినతిపత్రం అందించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సేలం ప్రకాష్ రావు, జుజ్జువరపు యోసేపు తదితరులు వినతిపత్రాన్ని అందించారు 2014 నుంచి 2019 వరకు మండలంలో అనేకమంది ఎన్టీఆర్ గహ నిర్మాణాలు చేసుకున్నారని, అనంతరం వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆ బిల్లులు చెల్లించలేదని అన్నారు. పార్టీలు తమ సొంత ప్రయోజనాలు మానుకుని ప్రజలందరికీ సేవ చేసే విధంగా ఉండాలని గహాలు నిర్మించుకున్న వారికి బిల్లులను మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఎన్నికల కోడ్‌తో సంబరాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్డ్ ప్రకటించడంతో అవనిగడ్డలోని టిడిపి శ్రేణులు సంబరాలు జరుపు కున్నారు. అవనిగడ్డ పార్టీ కార్యాలయం వద్ద టిడిపి నాయకులు కార్యకర్తలు చేరుకొని టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, మాచవరపు ఆదినారాయణ, బండే రాఘవ, మండలి రామ్మోహన్‌రావు, బచ్చు రఘునాథ్, మేడికొండ విజయ్, దాసినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు

అసత్య వార్తలకు ఖండన

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఓ దినపత్రికలో శనివారం ప్రచురించిన 'జీవో అమలుకు చేయి తడపాల్సిందే' అనే శీర్షికతో వచ్చిన వార్తను గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరపున గ్రేట్ 5 పంచాయతీ కార్యదర్శులు తీవ్రంగా ఖండించారు. శనివారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జి గోపీచంద్ విలేకరులతో మాట్లాడుతూ జీవో అమలుకు ఒక్కో కార్యదర్శి వద్ద 50 వేల రూపాయలు జిల్లా పంచాయతీ కార్యాలయ ఉద్యోగులు వసూలు చేస్తున్నారని అనే అసత్య వార్తలను ప్రచురించారని. కార్యదర్శులు జిల్లా పంచా యతీ ఉద్యోగులపై బురదజల్లే ప్రయత్నాలను మానుకోవాలని, నిజాయితీగా పని చేసే ఉద్యోగులను కించపరచ వద్దంటూ ఇతవు పలికారు. ఏ కార్యాలయ అధికారి ఏ కార్యదర్శి వద్ద డబ్బులు వసూలు చేశారో ఆధారాలు ఉంటే నిరూపించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లాలో జీవో 11 అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా పంచాయతీ అధికారికి పంచాయతీ కార్యదర్శులు కతజ్ఞతలు తెలుపుతున్నట్లు గోపీచంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు

డెత్ సర్టిఫికెట్ అందజేత

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : కక్ష సాధింపు చర్యలకు కేరాఫ్ అడ్రస్ పేర్ని నాని అని కొల్లు రవీంద్ర విమర్శించారు. మండంలోని పోతేపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడనే ఉద్దేశంతో ఇటీవల అకాల మరణం చెందిన నాగ పున్నారావు కుటుంబానికి డెత్ సర్టిఫికెట్ ఇవ్వకుండా కార్యాలయాలు చుట్టూ తిప్పించుకుంటున్నాడని అన్నారు. విషయాన్ని తెలుసుకుని స్థానిక సెక్రటరీని తక్షణమే ఆ కుటుంబానికి నాగపున్నారావు డెత్ సర్టిఫికెట్ అందజేయాలని కోరారు. కొల్లు రవీంద్ర సర్టిఫికెట్ని తీసుకొని నేరుగా పోతేపల్లి గ్రామానికి వెళ్లి ఆ కుటుంబానికి అందజేశారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి-మోపిదేవి : ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వం స్వామి వారిని కుటుంబ సమేతంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి గోపాల కృష్ణారావు శనివారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికా రులు, ఆలయ పండితులు ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కలు చెల్లించుకున్నారు. న్యాయమూర్తి గోపాల కృష్ణారావు కుటుంబ సభ్యులను ఆలయ సూపర్డెంట్ బొప్పాన సత్యనారాయణ ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామివారి ప్రసాదలను అందజేశారు.

పొత్తు భయం

వీక్షణం

బిజెపితో పొత్తు నేపథ్యంలో తెలుగుదేశం పార్టీకి, జనసేన పార్టీకి వచ్చే ఎన్నికల్లో తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇటు సీట్లపరం గానూ, అటు ఓట్లపరంగానూ ఆ రెండు పార్టీలకు పొత్తు నష్టం కలుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. 'పొత్తు' పొడిచిన కొద్ది రోజులకే అనూహ్యంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)ను తెరపైకి తీసుకురావడం కూడా ఇందుకు కారణంగా కనిపిస్తోంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పొందేందుకు, మతపరంగానూ విభజన తీసుకువచ్చేందుకు బిజెపి ప్రభుత్వం ఇటువంటి కుయుక్తులు పన్నుతోందనే విమర్శలు ఉన్నాయి. 2022లో సిఎఎ చట్టాన్ని తీసుకువచ్చినప్పుడు దేశవ్యాప్తంతా తీవ్ర వ్యతిరేకత రావడంతో మోడీ ప్రభుత్వం వెనక్కితగ్గింది. ఆ చట్టాన్ని అమలు చేయకుండా తాత్కాలికంగా నిలిపి వేసింది. అప్పుడే దీని ప్రమాదం ఇంకా పొంచే ఉందని దేశప్రజలు ఆందోళన చెందారు. తాజాగా లోక్‌సభ ఎన్నికలతోపాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మళ్లీ ఏకపక్షంగా సిఎఎ చట్టం అమలుకు బిజెపి సిద్ధమైంది. దేశవ్యాప్తంగా మళ్లీ పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నా వెనకడుగు వేసే ప్రశ్నేలేదని తేల్చిచెబుతోంది. ఈనేపథ్యంలో ఎన్నికల్లో బిజెపితో జతకట్టిన పార్టీలు పైకి గాంభీర్యం ప్రదర్శిస్తున్నా లోలోన ఆందోళన చెందుతున్నాయి. సిఎఎ ప్రభావం తమ తమ పార్టీలపై ఏవిధంగా పడుతుందోనని మదన పడుతున్నాయి. ఇప్పటి వరకూ తమకు గెలుపు అవకాశాలు ఉన్నాయని అంచనా వేసుకున్న సీట్లలో సైతం తాజాగా రాజకీయ పరిస్థితులు మారిపోతున్నాయని భయాందోళనలు చెందుతున్నాయి. పౌరసత్వ సవరణ చట్టంపై వ్యతిరేకతకుతోడు దేశంలో వివిధ ప్రాంతాల్లో ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీలపై దాడులు, మణిపూర్‌లో క్రైస్తవులపై జరిగిన దారుణ మారణకాండకు బిజెపియే కారణమనే అభిప్రాయంతో మైనారిటీలు, దళితులు ఉన్నారు. దీంతో వారి ఓట్లు తమకు ఏమేరకు పడతాయోననే సందేహంలో టిడిపి, జనసేన పార్టీల అభ్యర్థులున్నారు. దీనికితోడు పుండు మీద కారం చల్లినట్లు సిఎఎకు వత్తాసు పలుకుతూ టిడిపి అధినేత చంద్రబాబు చేసిన వ్యాఖ్యలూ ప్రభావం చూపుతా యని భయపడుతున్నారు. దీంతో ఆ రెండు పార్టీల్లోని కొందరు నేతలు బిజెపితో పొత్తుపై పెదవి విరుస్తున్నారు. మరోవైపు కేంద్రంలో బిజెపితో అంటకాగుతూ పార్లమెంట్లో ఆ పార్టీ తీసుకువచ్చిన దాదాపు అన్ని బిల్లులకూ మద్దతు ఇచ్చిన వైసిపి అభ్యర్థులు కూడా ఇదే సందేహంలో ఉన్నారు. ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లాల్లోని పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ముస్లిం మైనారిటీలు గణనీయ సంఖ్యలో ఉన్నారు. సుమారు ఆరు నియోజకవర్గాల్లో వారు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే పరిస్థితిలో ఉన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో అత్యధికంగా 60 వేల వరకూ వారి ఓట్లు ఉన్నాయి. విజయవాడ సెంట్రల్, మైలవరం, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లోనూ గణనీయ సంఖ్యలో ఉన్నాయి. కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గంలో అత్యధికంగా 29 వేల ఓట్లు, జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో 21 వేల ఓట్లు, గుడివాడలో 12 వేల ఓట్లు, పెడన, గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గాల్లో 5 వేల నుంచి 8 వేల వరకు ఓట్లు ఉన్నాయి. క్రైస్తవులు, దళితుల ఓట్లు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ప్రభావశీలంగా ఉన్నాయి. ప్రతి నియోజకవర్గంలోనూ 25 వేల నుంచి 30 వేల వరకు దళితుల ఓట్లు ఉన్నాయి. ఇక ఎస్‌సి రిజర్వుడు నియోజకవర్గాలుగా ఉన్న నందిగామ, తిరువూరు, పామర్రుల్లో సుమారు 45వేల నుంచి 50 వేల మంది వరకు దళితుల ఓట్లు ఉంటాయి. బిజెపిపై వారికి ఉన్న వ్యతిరేకత టిడిపి, జనసేనలపై పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వారి ఓట్లు దూరమైతే ఫలితాలు తారుమారయ్యే పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. తద్వారా టిడిపి, జనసేన పార్టీలకు కోలుకోలేని దెబ్బతగులుతుందని భావిస్తున్నారు. ఇక సీట్లపరంగానూ ప్రత్యక్షంగా జనసేన నష్టపోతోంది. ఇప్పటి వరకూ విజయవాడ పశ్చిమ సీటును జనసేనకు టిడిపి కేటాయిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే బిజెపి కూడా పొత్తు కూటమిలోకి రావడంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆ సీటును 'త్యాగం' చేసినట్లు తెలిసింది. ఆ సీటును బిజెపికి కేటాయిస్తున్నట్లు తెలిసింది. ఈనేపథ్యంలో ఇప్పటి వరకు అక్కడ ఎన్నికల ప్రచారం చేసుకుంటూ ముందుకుసాగుతున్న జనసేన నియోజకవర్గ ఇన్చార్జి, పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు, రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్న పోతిన వెంకట మహేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనసేన శ్రేణులు సైతం రెండు రోజులుగా నిరసనలకు దిగాయి. ఎన్ని నిరసనలకు దిగినా ఆ సీటును మాత్రం బిజెపికే కేటాయిస్తారని తెలిసింది. ఈ నేపథ్యంలో గెలుపోటములను ప్రభావితం చేసే వర్గాల ఓట్లు దూరమైతే, ఉన్న సీట్ల కోల్పోతే తమ పరిస్థితి ఏమిటనే ఆందోళనలో టిడిపి, జనసేన అభ్యర్థులున్నారు.

- ఎం.బి.నాథన్

నేషనల్ లోక్ అదాలత్‌లో 127 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: నేషనల్ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జూనియర్ సివిల్ జడ్జ మరియు అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కే శ్రావణి, ఎం శోభారాణిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీమార్గమే రాజ మార్గం అని క్షణికావేశంలో జరిగే పొరపాట్లను లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీ చేసుకోవాలన్నారు. దీని ద్వారా కాలం, డబ్బు ఆదా అవుతుంది అన్నారు. ఈరోజు నిర్వహించిన లోక్ అదాలత్ లో 127 కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏ కాంతారావు, ఎం వీరాంజనేయులు, ఏ జి పి టి ఎల్ నరసింహారావు, న్యాయవాదులు బద్దుల వెంకటరామయ్య, జె శ్రీనివాసరావు, ఎం కష్ణయ్య, పి సత్య శ్రీనివాసరావు, శ్రీనివాస్ గౌడ్, బూడిద నరసింహారావు, కే శ్రీనివాసరావు ఎం విజయ కుమారి, డి నాగేశ్వరరావు శోభతోర్ని తదితరులు పాల్గొన్నారు.

పోలీసు బలగాల కవాతు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలో మల్కాపురం, గండ్రాయి గ్రామాలలో శనివారం చిల్లకల్లు పోలీస్ ల ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. విజయవాడ సి పి క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు రూరల్ డి సి పి కె శ్రీనివాసరావు, నందిగామ ఏసిపి డాక్టర్ రవి కిరణ్ సారథ్యంలో జగ్గయ్యపేట సిఐ ఏం జానకిరామ్ పర్యవేక్షణలో రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలోని మల్కాపురం, గండ్రాయి గ్రామంలో సమస్యాత్మక ప్రాంతాల్లో సాయుధ బలగాలు, సర్కిల్ పరిధిలోని సీఐ ఎం జానకిరామ్, చిల్లకల్లు ఎస్ ఐ వి సతీష్ పోలీసు సిబ్బందితో ఎలక్షన్ లో స్వచ్ఛందంగా ఓటు వినియోగించుకునేందుకు ప్రజలలో ధైర్యాన్ని నింపే ఉద్దేశ్యంతో పోలీసు కవాతు ప్రధాన వీధులలో నిర్వహించారు.

రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా డాక్టర్ షంషీర్ ఆలీ బేగ్ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మీర్జా షంషీర్ అలీ బేగ్ శనివారం ఉదయం రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయంలో పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ చైర్మన్‌గా తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతలను అప్పజెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో మైనారిటీలకు అగ్రస్థానం కల్పించారని అన్నారు. రాష్ట్రంలో 12 మంది మైనారిటీలకు కార్పొరేషన్ చైర్మన్ లు అవకాశం కల్పించారని అన్నారు.

స్టీల్ ప్లేట్లు, గిన్నెలు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని ధర్మవరప్పాడు తండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కసుకుర్తి మంగతాయమ్మ సొంత ఖర్చులతో పాఠశాల విద్యార్థులకు 12 వేల రూపాయలు విలువైన మధ్యాహ్నం భోజనం చేయుటకు వినియోగించే స్టీలు కంచాలు, స్టీలు గిన్నెలను మండల విద్యాశాఖాధికారి ఎల్ చిట్టిబాబు చేతులు మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ చిట్టిబాబు మాట్లాడుతూ విద్యార్థులు శ్రేయస్సు దష్ట్యా, సంక్షేమం దష్టి లో ఉంచుకొని మధ్యాహ్నం భోజనం చేయుటకు స్టీలు కంచాలు, స్టీలు గిన్నెలను అందజేసిన ప్రధానోపాధ్యాయిని కసుకుర్తి మంగతాయమ్మ ను అభినందించారు.

ఇండియన్ సర్వర్స్‌తో పిబి సిద్ధార్థ ఒప్పందం

ఒప్పంద పత్రాలు చూపుతున్న సిద్ధార్థ యాజమాన్యం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మొగల్‌రాజపురంలోని పిబి సిద్ధార్థ కళాశాల – ఇండియన్ సర్వర్స్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థల మధ్య భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేరా రమేష్‌బాబు తెలిపారు. శనివారం కళాశాల కాన్ఫరెన్స్‌హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా తమ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ చదివిన విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేథస్సు,లో శిక్షణ ఇచ్చి తరువాత అర్హులైన వారికి ఉపాధి కల్పించేలా ఈ ఒప్పందం ఉంటుందని తెలిపారు. కళాశాలలో సాంకేతిక సదస్సులు నిర్వహించడంలో, సాంకేతికశిక్షణా కార్యక్రమాలను నిర్వహించడంలోనూ, పాఠ్య ప్రణాళికలు రూపొందించడంలోనూ, పరిశోధనలో, నూతన కంప్యూటర్ పరిజ్ఞానాన్ని విద్యార్థులకు, అధ్యాపకులకు బోధించడంలో సహాయ, సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఇండియన్ సర్వర్స్ ప్రయివేటు లిమిటెడ్ కార్యనిర్వహణాధికారి డి.సాయి సతీష్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ వేమూరి బాబూరావు, డీన్ రాజేష్ సి.జంపాల, కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగ అధిపతి డాక్టర్ టి.ఎస్.రవికిరణ్,డిగ్రీ కోర్సుల ఇన్‌ఛార్జి కె.సుధీర్ పాల్గొన్నారు.

సీటు రాలేదని అల్లర్లు చేయొద్దు : జనసేన

ప్రజాశక్తి - భవానీ పురం : జనసేన పార్టీకి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలు శిరోధార్యమని, సీటు రాలేదని పార్టీని రోడ్లపై అల్లరి చేస్తే పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ పార్టీ అసమ్మతి వాదులను హెచ్చరించారు. శనివారం భవానీపురంలోని విఎంసి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో జనసేన, టిడిపి, బిజెపి కూటమి అభ్యర్థుల విజయానికి జనసైనికులు పనిచేయాలని శంకర్ పిలుపునిచ్చారు. పార్టీ ఆదేశాలకు భిన్నంగా ఎవరైనా ప్రయత్నించినా, రోడ్డు మీదకు వచ్చి అల్లరి చేసినా సహించేది లేదని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ ఎవరికీ సీటు ఇస్తామని హామీ ఇవ్వలేదని, పార్టీ ఇన్చార్జిలకు గాని, జిల్లా అధ్యక్షులు గాని ఎన్నికల్లో నీకే సీటు ఇస్తామని చెప్పలేదని అల్లరి చేస్తున్న వారు గుర్తించాలని శంకర్ హెచ్చరించారు.

జగ్గయ్యపేట జైభీమ్ పార్టీ అభ్యర్థిగా మధు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్య పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కరిసే మధు పోటీ చేయనున్నాడు. మధు విద్యా వంతుడు అయినప్పటికీ నిరు ద్యోగిగా ఉండి బడుగు, బలహీన వర్గాలకు ఎస్టి, ఎస్సి, బిసి మైనారిటీలను ప్రగతి పథంలో ముందుకు నడిపించడానికి జై భీమ్ భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించింది. ఈ మేరకు వివరాలను ఆయన విలేకరులకు తెలిపారు.

మిక్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మిక్ కాలేజీ అఫ్ టెక్నాలజీ ప్రతి ఏటా నిర్వహించే వార్షికోత్సవ వేడుకలు మిక్ ఫెస్ట్ 2024 శనివారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వంశీ కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు వివిధ రకాల ఆటలు, ఆహారం, ఫోటోగ్రఫీ, వంటి వివిధ రకాల స్టాల్స్ నిర్వహించి వారి వ్యాపార నైపుణ్యాలను ప్రదర్శించారని తెలిపారు. అంతేకాకుండా కళాశాల విద్యార్థులు పలు రకాల సాంస్కతిక కార్యక్రమాలను కూడా నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన మ్యూజిక్ బ్యాండ్ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం, బైక్ స్టంట్ అందరినీ అలరించింది. విద్యార్థులకు కళాశాల అన్ని విధాలా తగిన సౌకర్యాలను కల్పిస్తుందని కళాశాల సిఇఒ డి.పాండురంగా రావు తెలిపారు. విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాభివృద్ధికి పలు రకాల శిక్షణా కార్యక్రమాలను కళాశాలలోనే నిర్వహించి వారి ఉపాధి అవకాశాలను ఎంతగానో మెరుగుపర్చినట్లు కళాశాల మేనేజ్ మెంట్ మెంబర్ ఎం. సుహాస్ తెలిపారు. కళాశాల సి.ఈ.ఓ. డి పాండురంగా రావు, మానేజ్మెంట్ మెంబెర్ ఎం. సుహాస్, ప్రిన్సిపాల్ డా. టి. వంశీ కిరణ్, మిక్ ఫెస్ట్ కో ఆర్డినేటర్ సిహెచ్. విజయ్ కుమార్, ఎన్ వి సుబ్బారావు, డాక్టర్. డి. ప్రసాద్ వివిధ ఇంజనీరింగ్ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బూత్ కమిటీ సభ్యులతో సమావేశం

ప్రజాశక్తి - వీరులపాడు : రాష్ట్రంలో ఎన్ని పార్టీలు పొత్తులు పెట్టుకుని వచ్చినా... రానున్న ఎన్నికల్లో జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయం అని ఎంఎల్‌సి డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు. జయంతి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి బూత్ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : బూడిద లారీ ఢీకొని ఎన్‌టిపిఎస్ కాంట్రాక్టు కార్మికుడు ఉప్పుతల శ్రీనివాసరావు (48) దుర్మరణం చెందాడు. రాత్రి విధులు ముగించుకుని శనివారం ఉదయం ఇంటికి వస్తుండగా ప్రమాదం జరిగింది. ఇంటికి కూతవేటు దూరంలోనే ప్రమాదం జరగడంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

బ్యూటీ పార్లర్లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి అన్ని బ్యూటీ పార్లర్‌పై పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేశారు. విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో పోలీసు వారితో పాటుగా రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు, మెడికల్ డిపార్ట్మెంట్ వారు, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు. విజయవాడలో బ్యూటీ పార్లర్ పేర్లతో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని వచ్చిన సమాచారంతో ఇబ్రహీంపట్నం కొండపల్లి పరిధిలో ఉన్న బ్యూటీ పార్లర్‌పై తనిఖీలు నిర్వహించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.